వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
బుధవారం 6, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## మహిళా ర్యాదులపై తక్షణమే స్పందించాలి



16లో.. వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్

## పిడుగుపాటుకు గుర్రై ముగ్గురు మృతి..



2 లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘటన

ఇద్దరు మహిళా కూలీలు, ఒక రైతు మృతి

మరికొంతమందికి స్వల్ప గాయాలు

పొలం పనులు చేస్తుండగా ఘటన

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి: పిడుగుపాటుకు గుర్రై ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దామెరకుంట గ్రామంలో పొలంలో కలుపు తీస్తుండగా గూడురు రాజేశ్వర్ రావు అనే రైతు పిడుగుపాటుకు గుర్రై అక్కడికక్కడే మరణించాడు.

## దళిత బంధు ఇవ్వాలని దళితుల ధర్నా

ఈ పథకాలపై ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేతల పెత్తనమేంటి

మానుకోటలో కౌన్సిలర్ల దర్నా పోడియం ముందు బైఠాయింపు



2లో..

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: గృహలక్ష్మి, దళిత బంధు, బిసి, మైనార్టీ రుణాల ఎంపిక బహిరంగంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైనవారికి ఇవ్వాలని సిపిఐ, సిపియం, కాంగ్రెస్ ఎన్‌డి,బిఎస్‌పి పార్టీలు డిమాండ్ చేశాయి. మంగళవారం మానుకోట మున్సిపల్ లో జరిగిన సమావేశంలో సిపిఐ.సిపియం,కాంగ్రెస్ కౌన్సిలర్లు ధర్నా చెయ్యడంతో పాటు పోడియం ముందు బైఠాయించారు.

## హైవే రోడ్డుకు ఆపద వచ్చిందా?



2లో..

ప్రమాదం అంచున జలగలంఛ గుండ్ల వాగు రోడ్డు

కుండపోత వర్షానికి పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు

వాగుల పరిస్థితిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

వాహనాల నడవలేని విధంగా కొట్టుకుపోయిన రోడ్డు

మేడారం, ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. హైవేరోడ్డుపై రెండు ప్రదేశాలలో మట్టంతా కొట్టుకుపోయి ప్రమాదం అంచున ఉంది. తాడ్వాయి సమీపంలోని జలగలంఛ వాగు గుండ్ల వాగు వంతెన చివరికి బీటీ అంతా కొట్టుకుపోయింది. ప్రమాదకరంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలకు హైవే రోడ్డుపై అక్కడక్కడ వాగుల వద్ద రోడ్డంతా పోయింది.

## 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి




16లో.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ

జనగామ టౌన్, ప్రభాతవార్త : న్యాయవాదులు తమ వద్ద ఉన్న పెండింగ్‌లో రాజీపడడానికి అవకాశం ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో

## కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కేయూలో నిరసన



16లో..

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త : యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని అసిస్టెంట్ ప్రొ.వేణగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మంగళవారం నాడుజిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుహాసినితో కలిసి కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు.

# పిడుగుపాటుకు గురై ముగ్గురు మృతి..

(మొదటి పేజీ తరువాయి..)

ఈసంఘటనలో అక్కడే ఉన్న మరో ముగ్గురు కూలీలు స్వల్ప అస్వస్థకు గురయ్యారు. అదేవిధంగా జిల్లాలోని చిట్యాల మండలం కైలాపూర్ గ్రామ శివారులోని శాంతినగర్‌లో పిడుగుపాటుకు గురై ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. చిట్యాల మండలకేంద్రంలోని రాంనగర్ కాలీనికి చెందిన చిలువేరు సరిత(40), నేర్పాటి మమత(30) అనే ఇద్దరు కూలీలు అక్కడికక్కడే పిడుగుపాటుకు గురై విగత జీవులయ్యారు. గ్రామానికి చెందిన ఒరైతు మిరప నారు నాటేందుకు కూలీ పనులకు తీసుకెళ్లగా అక్కడే పనులు చేస్తుండడంతో ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈసంఘటనలో పర్లపల్లి భద్రమ్మ, ఆరేపల్లి కొమురమ్మ, మైదం ఉమ, శివలు తీవ్రంగా గాయపడగా 108వాహనంలో చిట్యాల మండలకేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. జిల్లాలో రెండు చోట్ల ఒకే రోజున ముగ్గురు పిడుగుపాటుకు గురై మరణించడంతో విషాధ ఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి కుటుంబాల్లో రోదనలు మిన్నంటాయి.





# హైవే రోడ్డుకు ఆపద వచ్చిందా?



(మొదటి పేజీ తరువాయి..)

జలగలంఛ వద్ద గత నెలలో కొట్టుకుపోయి వాహనాలు నడవలేని విధంగా మారింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. మేడారం మీదుగా వాహనాలు నడిచాయి. నెల రోజులు పాటు ఏజెన్సీ గ్రామాల ప్రయాణికులు అవస్థలు పడ్డారు. మళ్లీ కుండపోత వర్షం మొదలైంది. హైవే రోడ్డుకు ఆపద వచ్చిన విధంగా మారింది.

**వాగులను పరిశీలించిన రెవెన్యూ అధికారులు**

జలగలంఛ వాగు, గుండ్లవాగు వంతెనను రెవెన్యూ అధికారులు సందర్శించారు. వాగుల వద్ద కొట్టుకుపోయిన మట్టిని పరిశీలించి చిన్న చిన్న వాహనాలను వాగులవ వద్దకు రాగానే నెమ్మదిగా వెళ్ళమని సూచనలు ఇస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ అధికారులు ఆర్.ఐ సునీల్‌కుమార్, వీఆర్ఏ నవీన్‌కుమార్, తహసిల్దార్ రవీందర్ సూచనల మేరకు వాగును పరిశీలించారు. ఇదిలా ఉండగా వాగు దాటుతున్న క్రమంలో చిన్న వాహనాలు వేగంగా వెళ్ళడంతో అదుపు తప్పి ఇసుకలోకి పోయింది. అధికారులు పరిశీలించి వాహనాన్ని వెంబడించారు. ఇసుకలో కూరుకుపోయిన వాహనాన్ని బయటకు తీసే విధంగా ప్రయత్నించారు. దీంతో ఒక రోజంతా వాహనదారులకు సూచనలు ఇవ్వడమే సరిపోయింది. ఏది ఏమైనప్పటికి జలగలంఛ వగు పొంగి ప్రవహిస్తుంది. అదేవిధంగా గుండ్ల వాగు సైతం వరద ప్రవాహంతో పోతుంది. వంతెన చివరి భాగంలో బీటీ మట్టంతా కొట్టుకుపోయి పెద్ద గుంత ఏర్పడింది.

# దళిత బంధు ఇవ్వాలని దళితుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పథకాల ఎంపికలో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేతలు జోక్యం చేసుకుంటూ అర్హులకు అందకుండా వారికి అనుకూలమైన వారినే ఎంపిక చేసుకుంటున్నారని ప్రధానంగా మా వార్డుల్లో మీ పెత్తనం ఏమిటని నిలదీశారు.అర్హులకే ఈ పథకాలు చేరాలనే తాము కోరుతున్నామని కాని పాలక పార్టీ తమ అనుచరులకు మాత్రమే లబ్దిచేకూరే విధంగా చేస్తుందని అందుకే తాము దర్నాలు బైఠాయింపు చేయ్యాల్సి వచ్చిందని సిపిఐ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి,సిపియం ఫ్లోర్‌లీడర్ సూర్నపుసోమయ్య,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ యెన్నం లక్ష్మారెడ్డిలు నిలదీశారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని దళితులు దళిత బంధు పథకం పక్కదారి పట్టి ధనికులపక్షంగా పోతున్నదని అలా కాకుండా అర్హులైన పేదలకు బహిరంగంగానే ప్రజలసమక్షంలోనే ఎంపిక చెయ్యాలని మంగళవారం జాతీయరహదారిపై ధర్నా తో పాటు బైఠాయించారు.దీంతో వాహనాలు నిల్చిపోయాయి. గత ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినా రాజకీయలకు అతీతంగా అందరికి ఇచ్చారని, అలాగే ఫీజు రియాంబర్స్ మెంటుతో పాటు గతంలోఅన్నిన పథకాలు అమలు జరిగినా ఎమ్మెల్యేగాని ఆనాటి పార్టీల జోక్యంగాని లేకుండా అమలు చేశారు కాని ఇప్పుడు మాత్రం అధికారపార్టీలో ఉంటేనే పథకాలు దరిచేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి స్థలం ఉండి ఇండ్లుకట్టుకోలేని వారికి ముందుగా ఇవ్వాల్సి ఉన్నా భవనాలు ఉన్నవారినే ఎంపిక చేశారని అంటే రాజకీయ జోక్యంలోనే సాధ్యమవుతుందని, దళితబంధు పూర్తిగా అధికార పార్టీ చెప్పిన పేర్లే ఉంటాయని, బిసి మైనార్టీ రుణాలస్థితికూడా ఇలాగేఉందనే అభిప్రాయంను ప్రతిపక్షాలు వ్యక్తంచేస్తున్నాయి ప్రతిపక్షాల ఆరోపణలకు అధికారపార్టీ ఎంపిక నిజమేననే రీతిలోనే కన్పిస్తుంది.ఉమ్మడి జిల్లాల్లో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఇంచుమించు అధికారపార్టీనేతలు ఎమ్మెల్యే చెప్పిన వారికే పథకాలలో చోటు దక్కింది. అనేది చేదు నిజం.దీంతో అనేక చోట్ల పార్టీలకు అతీతంగానే అర్హులైన లబ్ధిదారులు రోడ్డుఎక్కుతుండగా వారికి ప్రతిపక్షాలు మాత్రం దశలవారీగా ఆందోళనలు చేస్తామని అంటున్నాయి.అధికారపార్టీ తమకు అనుకూలమైనవారినే అబ్దిదారులగా ఎంపిక చేస్తుండగా ప్రతిపక్షాలు అర్హులైనవారిని ప్రధానంగా నిరుపేదలను ఎంపిక చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాయి.



# పంచాయితీల ఏర్పాటుకై పెసా గ్రామ సభ

**పేసా కో ఆర్డినేటర్-కొమురం ప్రభాకర్**

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ పరిధి కన్నాయిగూడెం మండలంలోని భూపతిపురం, చిట్యాల గ్రామాల్లో పేసా గ్రామ సభలు జిల్లా పేసా కో.ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భూపతిపురంలోని 105 కుటుంబాలు 503 జనాభా పేసా గ్రామ సభకు హాజరై సర్వాయి గ్రామ పంచాయతీలో మాయొక్క గ్రమాన్ని కలపటం వల్ల గ్రామ పంచాయతీకి వెళ్లడానికి 20కిలోమీటర్ల దూరం ఉండటం వల్ల గ్రామ పంచాయితీకి వెళ్లలేకపోతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500 జనాభా కలిగిన గిరిజన గుడాలని గ్రామ పంచాయితీగా చేశారు కాబట్టి మాయొక్క గ్రామాన్ని గ్రామ పంచాయితీగా చేయాలని పేసా గ్రామ సభ తీర్మానం చేశారు. అలాగే సర్వాయి గ్రామ పంచాయితీలోని చిట్యాల మల్యాపల్లి గ్రామాల ప్రజలు 129 కుటుంబాలు 512 జనాభా కలిగిన ప్రజలు అందరు కూడా సర్వాయి గ్రామ పంచాయితీలో ఉండటం వల్ల గ్రామ పంచాయితీ 15 కిలోమీటర్లు దూరం ఉండటం వల్ల గ్రామపంచాయితీకి వెళ్లలేకపోయామని గ్రామ పంచాయితీలో గ్రామ సభలు నిర్వహించి సందర్భంలో ఎటువంటి రవాణ సౌకర్యం లేకపోవటం వల్ల వెళ్లలేకపోతున్నామని తద్వారా ప్రభుత్వం తీసుకువచ్చే ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా మాగ్రామానికి రావడంలేదని గ్రామ పంచాయితీగా చేయటానికి అన్ని రకాల యోగ్యత కలిగిన మా గ్రామాన్ని గ్రామ పంచాయతీగా చేయాలని పేసా గ్రామ సభ ద్వారా తీర్మానం చేయటం జరిపింది. పేసా గ్రామ సభలకు కన్నాయిగూడెం ఎంపీడీవో పణిచంద్ర, ఎంపీ ఓ రామకృష్ణ, సర్వాయి సర్పంచ్,శారధ ఎంపీటీసీ ఆల నర్సక్క రాంబాబు పంచాయితీ కార్యదర్శి దబ్బ కట్ల మనోజ్‌లు హాజరైనారు.

# ఆరోగ్య మహిళా క్లినిక్‌ను, సందర్శించిన జిల్లా వైద్యాధికారి : డా. అప్పయ్య

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన మార్చి 8వ తారీఖు ఆరోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీష్‌రావు చేతులమీదుగా ఆరోగ్య మహిళ క్లినిక్‌ని కేవలం మహిళల కొరకు మహిళల మహిళ వైద్యుల చేత పరీక్షలు చేయించుకగాను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటగా 100 మహిళ క్లినిక్లను ప్రారంభించగా మన జిల్లాలో రెండు మహిళా క్లినిక్లను నాగురు వెంకటాపురం, మరియు ఏటూర్‌నాగారం మండలంలో ప్రారంభించడం జరిగింది.ఆరోగ్య మహిళా క్లినిక్ యొక్క ఉద్దేశం మహిళలలోముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన వైద్యం అందించి వారి జీవితంలో వెలుగు నింపడం కొరకు ప్రవేశపెట్టినటువంటి ప్రోగ్రాం ఆ విధంగా ప్రతి మంగళవారం ఈ క్లినిక్‌లను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం 27వ వారంన జిల్లా వైద్య ఆరోగ్య మహిళా క్లినిక్‌ని సందర్శించడం జరిగింది. వైద్యం కొరకు వచ్చిన మహిళలతో మరొకమారు మహిళల అనారోగ్యం పట్ల అవగాహన కల్పించడంతోపాటు అక్కడకు వచ్చిన ఒక ముస్లిం మహిళ యొక్క రిపోర్ట్స్ రాగా ఆ రిపోర్ట్స్‌ను కూడా ఆమెకు చూపిం ఈ రిపోర్ట్స్‌ను బయట చేయించుకున్నట్లయితే మీ కు దాదాపుగా 2200 నుండి 2500 వరకు ఖర్చవుతుందని తెలియపరచి మీరే కాదు మీ చుట్టుపక్కల ఉన్నటువంటి మహిళలకు దీని గురించి అవగాహన కల్పించి ప్రతి మంగళవారం అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ 27వ వారాలలో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఈ రెండు క్లినిక్‌లలో 4502 మందిని పరీక్షించగా 112 మందిని హయ్యర్ సెంటర్స్‌కి స్పెషలిస్ట్ పరీక్షల నిమిత్తము పంపడం జరిగింది. ఇందులో 91 మందికి ట్రీట్మెంట్ పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సుమలత, డాక్టర్ సుచరిత, డాక్టర్ చాముండేశ్వరి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.




# ఆర్ టి డి ఆధ్వర్యంలో సర్వేపల్లి జన్మదిన వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలోని, వీర పనేనీ శివాజీ కమ్యూనిటీ భవన్‌లో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అనంతపురం వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లాల కమ్యూనిటీ ఆర్గనైజర్, ఏరియా టీమ్ లీడర్‌వ కన్నంపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి జోగా ముఖ్యఅతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ 135వ పుట్టినరోజు వేడుకలను పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండలంలో ఉన్న పిల్లలకు, ట్రస్ట్ తరుపున స్టడీ మెటీరియల్ సర్పంచ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమంతురావు కార్యదర్శి శంకర్, మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్లు, హెల్త్ ఆర్గనైజర్లు, టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా వాహనాలు ఢీ..

గంగారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

బస్సు, 108 అంబులెన్స్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన మండలంలోని బావురుగొండ సమీపంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో మండలవాసులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.



గంగారం నుండి చింతగూడెం వైపు వెళుతున్న 108 అంబులెన్స్ వాహనం, జంగాలపల్లి నుండి నర్సంపేట వెళుతున్న ఆర్టీసీ బస్సు బావురుగొండ-గంగారం మధ్య రోడ్డుపై ఉన్న పెద్ద మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. అయితే ఈ సంఘటనలో అటు బస్సులో ఉన్నవారికి, ఇటు అంబులెన్స్ లో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పినట్లైందని చెప్పుకుంటున్నారు.

# టైలర్ కుటుంబానికి ఆర్థిక సాయం

### 23వేలు ఆర్థిక సహాయం అందించిన వర్తక సంఘం

మంగపేట సెప్టెంబర్5, ప్రభాతవార్త

మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ప్రముఖ టైలర్ దోలి సమ్మయ్య(50) అనారోగ్యంతో మంగళవారం ఉదయం ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూపాయలు 23వేలు వర్తక సంఘం అధ్యక్షులు వేమా సురేష్, ప్రధాన కార్యదర్శి జగదాభి సాం బయ్య మృతుని కుటుంబానికి అందించారు. సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో చెందారు. ఆయనది నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని వర్తక సంఘం ఆధ్వర్యంలో వ్యాపారులు కొంత మొత్తాన్ని సేకరించి రూపాయలు 23వేలు వర్తక సంఘం వారు వారి కుటుంబానికి అందించారు.



కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కమలాపురంలో టైలర్ దోలి సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన వద్దకు వెళ్ళి పూల మాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తూడి బగవాన్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల సీనియర్ నాయకులు మేడిపల్లి వెంకటేశ్వర్లు, తోట అశోక్, కోల శివ, చితామణి శ్రావణ్ పార్టీ సీనియర్ నాయకులు పప్పు వెంకటరెడ్డి, జాటోతు గోపి, పబ్బోజు సత్య నారాయణ, యలవర్తి శ్రీనివాస్, చల్లగురుగుల తిరుపతి, గోమాస చందర్, కాసర్ల చంద్రం, ఆకుల ప్రభాకర్, పదాల వెంకటరెడ్డి, యూత్ అధ్యక్షులు డిజె రాజేష్, తుక్కాని వంశీ, చిరుత రంజిత్, జాడి రవి, వట్టె క్రిష్టారెడ్డి, నిమ్మకాయల శ్రీను,బీస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి

### కొందరికే ఇచ్చారు : లబ్ధిదారులు

మంగపేట సెప్టెంబర్5, ప్రభాతవార్త

పోడు పట్టాలు కొందరికే ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర మొత్తం పోడు భూములకు పట్టాలు ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పు కుంటున్న బిఆర్ఎస్ నాయకులు పోడు భూముల పట్టాలకు వచ్చిన ధరఖాస్తుల్లో తెలంగాణా రాష్ట్రంలో సుమారు కేవలం 5శాతం కూడా పోడు పట్టాలు ఇచ్చింది, అమలు చేసింది లేదని ప్రతీ ఒక్క అర్జీదారులకు పోడు పట్టాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య మంగళవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అడవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని తెలిపారు. చాద మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు పంపిణీ కొంత వరకే అమలు చేసి చేతులు దులుపుకున్నారని మిగతా రైతాంగం మళ్ళీ ఇబ్బందులు ఎదుర్కొనేలా చేసిందని గత 40సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్నట్లు వంటి రైతులు పోడు పట్టాల కోసం ప్రతీ గ్రామంలో ధరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్జీదారుడికి పట్టాలు అందలేదని ఒకరు ఇద్దరికీ పట్టాలు అందించి ఫోటోలకు ఫోజులు ఇచ్చి అందరికీ ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కొందరికే పట్టాలు అందిస్తే మిగిలిన పోడు రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు గిరిజన బిడ్డలకు కూడా పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని మిగతా వారికి ఏవిధంగా న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. కనీసం పోడు పట్టాల పంపిణీ విషయంలో ధరఖాస్తులు పెట్టుకున్న దానిలో 5శాతం కూడా పట్టాలు ఇవ్వలేదని రాష్ట్రంలో ఉన్నటు వంటి పోడు రైతులకు ఎంత మందికి పట్టాలు అందించారో చెప్పాలన్నారు. మిగిలిన అన్ని వర్గాల 95శాతం పోడు రైతుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ



హయాంలో 2006అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టా చేయడం జరిగిందని పేదలకు ఉచిత కరెంట్ అందించింది కాంగ్రెస్ అని పేదలకు ఇళ్ళు, రైతులకు ఋణమాఫీ, ఏకకాలంలో చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పోడు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నుండి వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, వర్కింగ్ కమిటీ అధ్యక్షుల నర్రా కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి కారుబోతుల నర్సయ్య గౌడ్, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, సీనియర్ నాయకులు లంజపెల్లి రవి, పోడెం నాగేష్, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో వ్యక్తి మృతి

### -మరో ముగ్గురికి స్వల్ప అస్వస్థత

కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దామెరకుంటలో మంగళవారం పిడుగుపాటుకు గురూ గూడురు రాజేశ్వర్ రావు అనే రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అదేవిధంగా ముగ్గురు కూలీలు స్వల్ప అస్వస్థకు గురైనట్లు తెలిపారు. పొలంలో కలుపు తీస్తుండగా ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. పిడుగుపాటుతో దామెరకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుద్ఘాతంతో ఆవులు మృతి



గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విద్యుద్ఘాతానికి గురై రెండు ఆవులు మృతి చెందిన సంఘటన మంగళవారం గూడూరు మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సీ కాలనీవాసి బోడ యాకయ్యకు చెందిన రెండు ఆవులు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో మేత మేస్తున్న క్రమంలో వెనకవైపు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తీగలకు తగిలి విద్యుద్ఘాతానికి గురయ్యాయి. దీంతో ఆ రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన ఆవుల విలువ రూ.లక్ష వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు. కాగా ఆవులు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది వాస్తవమేనని విద్యుత్ ఎఇ ప్రణీత్ ధృవీకరించారు. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం విద్యుత్‌శాఖ నుండి నష్టపరిహారం అందజేస్తారని ఆయన తెలిపారు.

## మెడికల్‌షాపు యజమాని మృతి

గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గూడూరులోని స్వాతి మెడికల్‌స్టోర్ యజమాని, మెడికల్ షాపు ఓనర్స్ అసోసియేషన్ మాజీ మండల అధ్యక్షుడు బీర ప్రభాకర్ (52) మంగళవారం మృతి చెందాడు. ముప్పయ్యేళ్ల క్రితం గూడూరుకు వలస వచ్చిన నర్సంపేట సమీపంలోని ద్వారకపేటకు చెందిన ప్రభాకర్ అప్పటి నుండే ఇక్కడ మెడికల్ షాపు వ్యాపారం నిర్వహిస్తు స్థిరపడ్డాడు. ఈ క్రమంలో కొంతకాలం క్రితం అనారోగ్యానికి గురైన ప్రభాకర్ వైద్యం చేయించుకుంటూనే మంగళవారం మృతి చెందాడు. కాగా ఆయన మృతదేహాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్‌రావులు సందర్శించి నివాళులర్పించారు. స్థానిక మెడికల్ షాపుల యజమానులు కూడా ప్రభాకర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. మృతుడు ప్రభాకర్‌కు ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు.


**CAUTION PUBLIC NOTICE TO WHOMSOEVER CONCE**

This is to inform the general public that my clients Sri. Alle Ashok S/o. Sri. Alle Narayana, Smt. Meena Murthy W/o. Sri G. Narasimha Murthy, Smt. Swapna Moluguri W/o. Sri Kiran Kumar, Sri Molugui Kiran Kumar S/o Sri Narayana, Sri Gunda Narsimha Raju S/o. Late Gunda Pentaiah & Others entered into an Agreement of Sale with Sri **GHATTAMANENI SATISH CHANDRA** S/o. Sagarendraiah, towards the purchase of the land in Sy. No.537/5/1 and bifurcated vide Proceeding No.2201024438 of Sy. No. 537/5/1/1 by virtue of pattedar Pass Book No.T21050072364, Katha No.60623, admeasuring Acre. 0.0750 Guntas Bheemaram Village, Hasanparthy Mandal, Hanumakonda District. The said SATISH CHANDRA, earlier entered into an Agreement of Sale in respect of the land at Kowkoor, the venture was flopped and the criminal cases were booked against him. In turn he returning of received sale considerations have entered into agreement of sale in respect of land in Sy.No.537/5/1/1 with my clients. To deceive my clients have entered into agreement of sale with **MD. RAFIYA BANU W/O MOHAMMED AFZAL KHAN,** attempting to alienate the said property without obtaining any clearance of payment towards my clients. My clients constrained to issue this caution notice against G. SATISH CHANDRA towards his illegal sale and attempting to dispose said land in Sy. No. 537/5/1/1 of Bheemaram Village Hasanparthy Mandal., the said land not divided into metes and bounds, the Satish Chandra have received entire sale consideration, only registration is pending and now dodging to execute registered Sale Deed in favour of my clients this said notice to be treated as a Notice to **GHATTAMANENI SATISH CHANDRA** to come forward to executed registered sale deed in favour of my client failing which my clients are constrained to file suit for Specific Performance and damages occurred to my clients.

**P. V. SHRINIVASAN**
Advocates
# 207 & 208, Aditya Towers,
Vinayak Nagar, Neredmet,
Secunderabad – 5000 56.
**9700292227, 9866740895,**

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలోని దేవరాం పల్లి, గోపాలపూర్, బూడిదపల్లి, దేవరాంపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నంది శశి కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వోన్న వంశవర్ధన్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తూటి నారాయణ, శనిగరం ముత్తయ్య, కాల్వపెల్లి బుచ్చయ్య, పిల్లమారి రమేష్, సోదారి క్రాంతి



కుమార్, జనగాం రాజబాపు, పాలరపు వెంకటస్వామి, జనగాం సదువలి, దావు రాజేందర్, కాటవేని శివ, రమణారెడ్డి, సారయ్య, క్రాంతి కుమార్, అనిరుధ్, ప్రవీణ్, చందు, రాజు, ఖుద్రత్, రమేష్, అంజి, సిద్ధు, రతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను విస్తృత పరుచాలి



**మహముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను విస్తృత పరుచాలని జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం అధికారులు తెలిపారు. మంగళవారం మండలంలోని కనుకునూర్‌లో హెచ్‌డబ్ల్యుసీ(హెల్త్ వెల్‌నెస్ సెంటర్)ను బృందం సభ్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ పార్థివిషా పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మహముత్తారం డాక్టర్ సందీప్, డిస్ట్రిక్ క్వాలిటి మేనేజర్ డాక్టర్ భానుకుమార్, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ ఉమాదేవి, డిపిఓ చిరంజీవి, డిస్ట్రిక్ ఏపీడమిస్ట్ భాష్య నాయక్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ మమత, ఏఎన్ఎంలు సూర్యకల, భూలక్ష్మి, స్టాఫ్‌నర్స్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మహముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాంనేని వెంకటరాజం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని ఉపాధ్యాయులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ పిట్టల రాజేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ వంశీ, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు, కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, మహముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, ఎంపిటీసీ తోలేం వెంకటేష్, నాయకులు నవరాం నాయక్, మహేందర్, పక్కల రాజబాబు, రజాకార్, తాళ్లపల్లి సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న చల్ల సునీత

**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం కాటారం ప్రిన్సిపాల్ చల్ల సునీతన మంగళవవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రామ్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమంలో పాల్గొని చల్ల సునీత ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందుకున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

## తాసీల్దార్‌ను సన్మానించిన నాయకులు

**మహముత్తారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మహముత్తారం తహశీల్దార్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జీలపల్లి ఎంపిటీసీ కోడి అర్జయ్య, ఆదివాసీ తుడుందెబ్బ మండల అధ్యక్షులు కుర్సింగ మహేష్‌లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. వారివెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

## ముర్రుపాలే బిడ్డకు ఎంతో శ్రేష్టం..



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లారం చిన్నతూండ్ల గ్రామాల లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా తల్లిపాలపై బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ..అమ్మపాలు అమృతం వంటివని నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు, ముర్రుపాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ముర్రుపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తితో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే తాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, కాంతమ్మ, విజయ, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్‘డే’



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం, తాడిచర్ల, పెద్దతూండ్ల, వల్లెంకుంట, రుద్రారం తదితర గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీచర్స్ డే కార్యక్రమాన్ని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు మొత్తం 112మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి మలహర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ బండ కిషోర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మండల రాహుల్, మండల అధ్యక్షులు గడ్డం క్రాంతి, ఎస్టీసెల్ అధ్యక్షులు భిక్షపతి, సర్పంచ్ రాజునాయక్, కుర్రే నరేష్, రమేష్, మేనం సత్యనారాయణ, బండి స్వామి, మేనం శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, ఇందారపు ప్రభాకర్, దుర్గా ప్రసాద్, రావుల రవి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీతారామ సేవా సదన్ మంథని వారి సహకారంతో రూ.2లక్షల పదివేల రూపాయల విలువ గల ల్యాబ్ పరికరాలను అందజేశారు. కాగా సీత రామ సేవా సదన్ ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సెక్రటరీ డి.గణపతి చేతుల మీదుగా విద్యార్థులకు సైన్స్ ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ ల్యాబ్‌ను ఉపయోగించుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కుమారస్వామి అధ్యక్షతన అభినందన సమావేశం నిర్వహించి సీతారామ సేవా సదన్ వారిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సదన్ మెంబర్స్ మనోహర్ రావు, రామకిషన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు అంగన్‌వాడీల సమ్మె నోటీస్ అందజేత

**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో తహశీల్దార్ ఏ.నాగరాజుకు మంగళవారం మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎం.శ్రీలత రెడ్డి అంగన్‌వాడీలు చేయబోయే నిరవధిక సమ్మె నోటీసును అందజేశారు. ఈకార్యక్రమంలో సెక్టార్ లీడర్లు ప్రేమలత, దివ్య, నజీమాలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్

**-కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి**



హన్మకొండ, సెప్టెంబర్05, ప్రభాతవార్త
బడుగు,బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సంకల్పయాత్రలో భాగంగా సోమవారం 31వ డివిజన్‌లో సంకల్ప యాత్ర చేసి పలు కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామి ఇచ్చి కాంగ్రెస్‌హయాంలో ఇచ్చిన భూములను లాక్కొని ఇంతవరకు ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షనర్లు దరఖాస్తులు పెట్టి సంవత్సరాలు గడుస్తున్నా వారికి పెన్షన్లు అందడంలేదన్నారు. మున్సిపల్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం భూకబ్జాలకు మారుపేరుగా తయారైందని విమర్శించారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పి వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా అధికారపార్టీ నాయకులకు పర్సంటేజీలపై ఉన్న ఆసక్తి అభివృద్ధిపై లేదని మండిపడ్డాడు. బిఆర్‌ఎస్ ప్రతినిధి నన్ను ధైర్యంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్‌లోని కోవర్టులతో కలిసి నాపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. నాపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరు కాంగ్రెస్‌పార్టీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అన్వేశ్వరవు సురేందర్, మాజీ అధ్యక్షుడు రమేష్, బిసి సెల్ నాయకులు కలవచర్ల కృష్ణ, వెల్దండి రమేష్, ఎస్సి సెల్ నాయకుడు ప్రశాంత్, వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్, మహిళ అధ్యక్షురాలు రమణి, నాయకులు మురళి, యాదగిరి, మహేష్, రాజు, ప్రవీణ్, రాజేష్, సరళ, అజీజుల్లాబేగ్, వెంకట్, స్వప్న, సత్యనారాయణ, శ్రీకాంత్, సుధాకర్, పూర్ణ, దయాకర్, జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ విద్యార్థులు ఘనకీర్తి చాటాలి

**-తాడ్వాయి ఆశ్రమ బాలికలను ఆదర్శంగా తీసుకోవాలి -ఐటిడిఏ అధికారులు కూడా అన్ని పాఠశాలలపై దృష్టి పెట్టాలి -ఉపాధ్యాయ దినోత్సవ సంబురాలు కాదు .. చదవాలి -కెనరా బ్యాంకు మేనేజర్ తాడ్వాయి లకావత్ సునీల్**



మేడారం, ప్రభాతవార్త :
ఏజెన్సీ ప్రాంతంలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఘనకీర్తి చాటాలని కెనరా బ్యాంకు మేనేజర్ లకావత్ సునీల్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుని తాడ్వాయిలోని ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఉపాధ్యాయులుగా పనిచేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచానికే అక్షర వెలుగులు నింపారని కొనియాడారు. ప్రస్తుత ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రగతి కోసం మెరుగైన విద్య చేస్తున్నప్పటికి విద్యార్థులు చదువుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ బంగారు బాటను పాడు చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు కూడా ఆశ్రమ పాఠశాలలపై దృష్టి పెట్టి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అప్పుడే గిరిజన విద్యార్థులు చదువులో రాణిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల కీర్తి ప్రతిష్టలు ప్రపంచంలోకి వెళ్ళే విధంగా విద్యార్థులు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో చదువుల ప్రతిభ కనపరిచిన 10 మంది విద్యార్థులకు రూ.22,500 నగదు బహుమతిని చెక్కులను అందజేశారు. మిగతా బాలికలు కూడా ఆదర్శంగా చదివి జిల్లా వ్యాప్తంగా ఘనకీర్తి చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఆఫీసర్ అజ్మీరా నవీన్, సిబ్బంది రాములు, శాంత, క్యాషియర్ ఈసం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఈసం బుచ్చయ్య, సుధాకర్, నవీన్‌నాయక్, మహిళా టీచర్లు కాలేజీ హెడ్మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

**- జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షాహెజాది**




నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :
మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 15 సూత్రాల కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షాహెజాది జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాలని అన్నారు. జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి 15 సూత్రాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఇందులో మహిళా శిశు సంక్షేమం, పాఠశాల విద్య, ఉర్దూ బోధన, మదర్సా, విద్యా, ఉపకార వేతనాలు, విద్యా మౌళిక సదుపాయాల కల్పనా, స్వయం ఉపాధి, సాంకేతిక శిక్షణ, రుణసహాయం నియామకాలు, గ్రామీణ గృహనిర్మాణం, మైనార్టీ వాడల అభివృద్ధి మతపరమైన ఘర్షణల నియంత్రణ, నేరాల విచారణ బాధితులకు పునరావాసం వంటి అంశాల అమలుపై శాఖల వారీగా చర్చించి దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అర్హులైన మైనార్టీ లబ్ధిదారులకు వందశాతం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిశ్రమల స్థాపన, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాల అమలుపై మైనార్టీలకు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు.

## హన్మకొండ వార్త

### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఉపాధ్యాయ విద్యా కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**- ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..**
యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, డాక్టర్ కర్ణాకర్‌రావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాలనా విభాగాధిపతిగా ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 5 ప్రభాతవార్త :
కేయూ ప్రభుత్వ పాలనా, మానవ వనరుల విభాగం అధిపతిగా ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావు మంగళవారం పదవీ బాధ్యతలను మాజీ అధిపతి ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు చేతుల మీదుగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను, డా.సుచరితపాల్, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, డా.గడ్డం క్రిష్ణయ్య, డా.బ్రహ్మం విభాగం పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, వివిధ విద్యార్థి సంఘాల బాధ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

### ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకుంటున్న ఆచార్యతాళ్లపల్లి మనోహార్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :
కేయూ చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి చెందిన ఆచార్య తాళ్లపల్లి మనోహర్ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ ఉన్నారు.



# గురిజాల వాసికి ఉత్తమ అధ్యాపక రాష్ట్ర స్థాయి అవార్డు

**నర్సంపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన హనుమకొండలోని ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మర్ధ రాంబాబు ఉపాధ్యాయుల దినోత్సవం రోజున హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమినిస్టర్ మహమ్మద్ అలీ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపక రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధానకార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ మంగళవారం మీడియాకు తెలిపారు. హనుమకొండ కేడీసీలో వృక్ష విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ మర్ధ రాంబాబు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బోధన, పరిశోధనా, సామాజిక సేవా కార్యక్రమాల లో చురుగ్గా పాల్గొని మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవం సంధర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం మహమ్మద్ అలీ చేతుల మీదుగా రాంబాబు ఉత్తమ రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా రాంబాబు కు చెన్నైలో పరశోధన, బోదనలో అనుభవం ఉన్నవారికి ఇవ్వబడే అంతర్జాతీయ ఉత్తమ పరిశోధక అవార్డు కూడా అందుకున్నట్లు వారు తెలిపారు. రాంబాబు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదికలో గౌరవ ముఖ్యసలహాదారులుగా కొనసాగుతూ, ఐక్యవేదిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు వేణు, రాజేందర్ గౌడ్ తెలిపారు. రాంబాబు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం



పట్ల గురిజాల గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు. అట్టి కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేష్, టెక్నికల్ ఎడ్యుకేషనల్ కమీషనర్ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

## మాట ఇచ్చిందంటే నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ : పెండెం రామానంద్



**నర్సంపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రజలకు ఏ హామీ ఇచ్చిన తప్పకుండా నెరవేర్చి తీరుతుంది కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి రాగానే ప్రతి హామీని అమలు చేసి చేపిస్తుందని టీపిసిసి సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణం 24 వార్డులో ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ నేతృత్వంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని 2వ రోజు చేపట్టడం జరిగిందని మంగళవారం తెలిపారు. ఈ సంధర్భంగా రామానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలోనే దేశం రాష్ట్రం అభివృద్ధి సాధించిందని అన్ని వర్గాల సంక్షేమం కొరకు ఎన్నో గొప్ప పథకాలను తీసుకొచ్చి అమలుపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రైతు కుటుంబంలో చిరునవ్వు చూడాలని అదికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫి చేయబోతున్నామని ఎస్సీ, ఎస్టీ మహిళా యూత్ డిక్లరేషన్ ను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధికారంలో చలామణి అవుతూ దళిత గిరిజనులకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల. సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయ్, మాదాసి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశికృష్ణ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిలు గొర్రె నవీన్, చిప్ప నాగ, చింతల క్రాంతి రెడ్డి, 24 వార్డు అధ్యక్షులు కోల చరణ్ రాజ్, 16వ వార్డు అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, పట్టణ ఓబిసి ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ములుకల మనిష్, 14వ వార్డు అధ్యక్షులు డిష్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్ద శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, దేశి లక్ష్మి, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, చెన్నబోయిన సాయి శ్రవణ్ దాస్, మచ్చకంటి మనోజ్ కుమార్, గద్ద నిఖిల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాలను అడ్డుకునేందుకు రేవూరి కుట్ర

**చెన్నారావుపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైనటువంటి వైద్యకళాశాలను అడ్డుకునేందుకు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కుట్ర పందుతున్నాడన్ని తెలంగాణ ఉద్యమ కారులు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు చెన్నారావుపేటలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉధ్యమ కారులు ఎండీ రఫీ, టేకుల స్వామి, సాదు నర్సింగారావులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం ఇప్పుడిప్పుడే అన్ని రంగాల్లో అబివృద్ధివైపు దూసుకువెళ్లుతుంద



న్నారు. ఇలాంటి సమయంలో మాజీ ఎమ్మెల్యే నూతనంగా నిర్మిస్తున్న వైద్యకళాశాల అసుపత్రి భవనాలను సందర్శించి చేసిన అరోపనలు తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అభివృద్ధి సహాకరించాల్సింది పోయి రేవూరి ఇలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమంలో లాఠి దెబ్బలు పడి జేలుకెల్లిన ఎమ్మెల్యే పెద్ది ముఖ్యమంత్రి సహాకారంతో అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఇలాంటి తమ ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు రేవూరికి లేదన్నారు. ఇప్పుటికైన రేవూరి చేసిన వాక్యాలను వనిక్కితీసుకొని భహిరంగ క్షేమాపానలు చెప్పాలని లేకుంటే తీవ్ర పరినామాలు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కడగండ్ల యాకయ్య, కవుడగాని రాజీరు, అందె వెంట్రాములు, మూడు రమేష్, రాజేందర్, గట్ల కృష్ణయ్య, పరకాల కొమురయ్య, పంతులు నాయక్, యాకాంబ్రం, రాజు, శ్రీను పాల్గొన్నారు.

## ఆచార్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నర్సంపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ఈ ప్రపంచంలో తల్లి, తండ్రి తరువాత విద్యార్థికి అక్షరాలు నేర్పే దశ నుండి తను ఒక మంచి ప్రయోజకుడు కావాలి అని విద్య బుద్దులు క్రమశిక్షణ నేర్పి తన నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తను ఈ సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించా కోరుకునే ఒకే ఒక వ్యక్తి గురువు మాత్రమే అని ఆచార్య డిగ్రీ పీజీ కళాశాల కరెస్పాండంట్ మరియు ప్రిన్సిపాల్ జీజుల సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులకు పాల్గొన్నారు.

## బొల్లికొండలో ఉచిత వైద్యశిభిరం

**నెక్కొండం సెప్టెబంర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని బొల్లికొండ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాదులను అరికట్టేందుగాను ముందస్తూగా అలంకానిపేట ప్రథమిక ఆర్యోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వద్యై శిభిరం కినసాగింది. వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆద్వర్యంలో రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. వివిద రకాల వ్యాదులతో బాదపడుతున్న వారి రక్త నమోనా పరిక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాదులపట్ల పప్రమత్తంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి పెంటయ్య, సూపర్‌వైజర్ రాజు, వైద్యసిబ్బంది సుజాత, ప్రభ, ఆశా కార్యకర్తలు సోనా, లలిత తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుతో ఇద్దరు మహిళలు మృతి

-నలుగురికి గాయాలు

-చిట్యాలలో విషాధం



**చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

పిడుగుపాటుతో ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందిన విషాధ సంఘటన కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో మంగళవారం జరిగింది. హృదయ విదారకరమైన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చిలువేరు సరిత(40), నేర్పాటి మమత(30) మరికొంత మంది కూలీలు కలిసి గ్రామానికి చెందిన ఓరైతుకు మిరప నారు నాటేందుకు కూలీ పనులకు వెళ్లినట్లు చెప్పారు. మంగళవారం మధ్యాహ్నాం ఉరుములతో కూడిన వర్షం పడడంతో కూలీలంతా సమీపంలోని చెట్టు కిందికి వెళ్లినట్లు తెలిపారు. ఒకసారిగా పిడుగుపడడంతో చిలువేరు సరిత, నేర్పాటి మమతలు అక్కడికక్కడే మృతి చెందారని చెప్పారు. ఈసంఘటనలో పర్లపల్లి భద్రమ్మ, ఆరేపల్లి కొమురమ్మ, మైదం ఉమ, శివలు తీవ్రంగా గాయపడగా 108వాహనంలో మండలకేంద్రంలోని సవిల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహ మేరకు మెరుగైన వైద్యం కోసం ఎంజిఎంకు తరలించినట్లు తెలిపారు. ఒకే కాలనీకీ చెందిన ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంఏ అజీజ్‌కు అవార్డు



**దుగ్గొండి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాలలో ఎంఏ అజీజ్ గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం సర్వేపల్లి రాదాక్రిష్ణ పుట్టిన రోజున గురుపూజోత్సవ సంధర్భంగా హన్మకొండలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంఏ అజీజ్‌కు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించిన వారికి ఏదో ఒక గుర్తింపుఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీఈవో వాసంతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కట్లకోముల భద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీన్‌కుమార్, పిఆర్‌టీల మండల శాఖ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రావుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సర్వేపల్లి రాధాక్రిష్ణను ఆదర్శంగా తీసుకోవాలి**
**జడ్పీటీసీ గై రుద్రమదేవి, ఎంపీపీ బుర్ర రజిత**
**వెంకాపూర్ గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్**
**పీఆర్టీయుటిఎస్ సంఘంతో సమస్యలు పరిష్కారం**
**పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి**

**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**
బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణను ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి అన్నారు. టీచర్ ్స డేను పురస్కరించుకొని పీఆర్టీయు వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోకిల శ్రీరంగం, అడిచర్ల రాజయ్యల ఆధ్వర్యంలో సోమవారం జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్‌లో 16 మంది ఉత్తమ ఉపాధ్యా యులకు సన్మానం జరిపారు. వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ హాజరైన ఈ కార్యక్రమలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను, కాంప్లెక్స్ హెడ్మాష్టర్లను, స్కూల్ అసిస్టెంట్లను పూలమాలలు వేసి సర్టిఫికెట్‌లు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభవిష్యత్తు ఉపాధ్యా యులపైనే ఆధారపడి ఉందని, అందుకే ఉపాధ్యాయులకు సమాజంలో అంతగా గౌరవం ఉంటుందని వారు తెలిపారు. సర్వేపల్లి రాధాక్రిష్ణ మామూలు



ఉపాధ్యాయునిగా పనిచేసి భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, సంఘం బాధ్యులు పెండ్యాల సలేంద్రం, ఓదెల వేణుగోపాల్, బండి ప్రవీణ్, నూనె ప్రవీణ, వెంకటేశ్, సందీప్, శ్రీనివాస్, పాలకుర్తి శ్రీధర్, కిరణ్, అవార్డు గ్రహీతలు, రికార్డు అసిస్టెంట్ సత్యం, ఉపాధా ్యయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు ఎంపీపీకి సన్మానం



**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌ను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం శాలువా కప్పి ఘనంగా సనా ్మనించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకన్న, డీఈఓ జి. పాణిని, సెక్టోరియల్ అధికారులు బద్ధం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, సాంబయ్య, రమేష్, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, తాడ్వాయి ఎంఈఓ సాంబయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకి సన్మానం



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్05, ప్రభాతవార్త:**
మండల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పండా రామరావు, పీర్ల కృష్ణబాబు, బి రమాదేవి ఉపాధ్యాయులకి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో ఉపాధ్యాయ దినోత్సవం నాడు ములుగు కలెక్టర్ కార్యలయంలో వారిని ఘనంగా సన్మానించి అడిషనల్ కలెక్టర్ వెంకన్న, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల అనందం వ్యక్తం చేశారు ఇటువంటి పురష్కరాలు వలన తాము విధులు నిర్వర్తించే పాఠాశాలలో ఇంకా మెరుగా పని చేయడానికి ఉపయోగపడుతాయి అని అయా పాఠశాలలకి మరింత గుర్తింపు తెచ్చె విధంగా మరియు విద్యార్థులల్లో నైపుణ్యం పెంపోందే విధంగా కృషిచేస్తాం అన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### గురువులను సత్కరించిన విద్యార్థులు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు త్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలయందు మరియు ఎంపీపిఎస్ నార్త్ పాఠశాలలో విద్యార్థులు గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న డా. సర్వేపల్లి రాధాకృష్ణజజయంతిని టీచర్స్‌డే గా జరుపుకుంటున్నామని అన్నారు. ఉపాధ్యాయినిగా, రాష్ట్ర పతిగా దేశానికి ఎనలేని సేవలందించిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు స్ఫూర్తి దాయకమని అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం గిరిజన బాలికలకు సరఫరా చేసినటువంటి జీకె బుక్స్ మరియు ఇంగ్లీష్, తెలుగు, హింది, కాపీ రైటింగ్ బుక్స్‌ను, స్టూడెంట్ డైరీలను మరియు నైట్ డ్రెస్‌లు, ప్లేట్, గ్లాస్, బౌల్ తదితర వస్తువులను విద్యార్థు లకు అందజేశారు. హెచ్ఎం రేవతి, హెచ్‌డబ్ల్యూవో శ్రీలత, కొండా చెంచ య్య, ఉషారాణి, స్రవంతి, అరుణ, శ్యామలత, నిర్మల, అర్చన, తులసి, సాంబయ్య, నార్త్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, విద్యా కమిటీ చైర్మన్ లొటపిటల రాజేష్, నార్త్ పాఠశాల ఉ పాధ్యాయులు అంబరికాని జయ, రాంబాబు, సారంగపాణి, తల్లిండ్రులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన హోంగార్డు కుమార్తె

### సన్మానించిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కాశిందేవి పేట గ్రామానికి చెందిన హోంగార్డు దూరిశెట్టి రవి కుమార్తె దురిశెట్టి సాయిలేఖ ఇటీవల విడుదలైన మెడికల్ ఫలితాల్లో 466 మార్కులు సాధించి 3574 స్టేట్ ర్యాంక్ తో సూర్యపేట నందుగల గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు సాధించినందుకు జిల్లా హోం గార్డ్సు ఇంచార్జీ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ చిన్నాల వెంకట నారాయణ, జిల్లా ఎసీ ్ప గౌస్ ఆలంలు ఎస్పీ కార్యాలయంలో మంగళవారం శాలవాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. సాయిలేఖ కు చదువులో జిల్లా పోలీస్‌ల తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్05, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా మంగళవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం పురష్కరించుకోని ఘనంగా నిర్వహించుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ రాష్ట్రపతిగా పనిచేసిన అయన సేవాలను గుర్తు చేసుకున్నారు వివిద పాఠశాలల్లో విద్యార్దులే ఉపాధ్యాయ వేశధారణలో విచ్చేసి పాఠాలు చెప్పి ప్రశంసలు పోందారు అలాగే ప్రస్తుతం స్థానికంగా మీసేవా నిర్వహిస్తున్న చిడెం రవికుమార్‌ను పూర్వవిద్యారులు అందరూ ఘనంగా సత్కరించి ఉపాద్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అతను ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు అయన వద్ద పాఠాలు నెర్చుకున్న జ్ఞాపకాలను, మదుర స్మృతులను గుర్తుచేసుకోని విద్యార్దులు అనందం వ్యక్తం చేశారు. ఇప్పు ఉపాధ్యాయ వృత్తిలో లేక పోయిన పూర్వవిద్యార్దులు గుర్తుంచుకోని మరి ఉపాధ్యాయ దినోత్సవం నాడు అయన్ని సత్కరించడం పట్ల అయన అనందం వ్యక్తం చేశారు తన వద్ద విద్యాను అభ్యసించిన విద్యార్దులు ఉన్నత స్థితిలో ఉండి జీవితంలో స్థిరపడాలని అయన అకాక్షించారు ఈకార్యక్రమంలో రాజేష్, ఏడు కోండలు, కోప్పుల వినోద్, అట్టం సుభద్ర, నాగేశ్వరావు(రెడ్డి), చిడెం సాయి ప్రకాష్, సన్నీ, వికాస్, జాడి రవి, అయ్యప్ప తదితరులు పాల్గోన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణకు కన్నీటి వీడ్కోలు

### -పాడే మోసిన గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**
గణపురం మండలం సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం జిల్లాలోని జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున రామకృష్ణ అంతిమయాత్రలో కన్నీటితో వీడ్కోలు పలికారు. కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు రామకృష్ణ పాడే మోసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిజేపి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమయాత్రలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మండల జిల్లా, మండల జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు**



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్05, ప్రభాతవార్త:**
మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్నజోజన కార్మికులు తమ పెండ ింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ ఎఐటియుసి అద్వర్యంలో మండల విద్యాశాఖ కార్యలయం వద్ద దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు పాల్గోన్నారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మధ్యాహ్నజోజన కార్మికుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల పట్ల ప్రభుత్వం మెండిగా వ్యవరిస్తుంది అని పెంచిన జీతాలు ఇంత వరకు ఇవ్వలేదని ఇప్పటికే ఐదు నెలల వంట బిల్లులు, సామాగ్రి బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి సకాలంలో బిల్లులు చెల్లించకపోతే విద్యార్దులకి ఎలా పోషకాహారం అందిస్తారు అని అన్నారు పెండింగ్‌లో ఉన్నా వంట కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని అయన డిమాండ్ చేశారు బిల్లుల చెల్లింపులో జాప్యం చేస్తే ఈనెల 20వతేది నుండి నిరవధిక సమ్మె చేపడతాం అని అందులో భాగంగానే ఈరోజు మండల విద్యాశాఖ అధికారికి, తాహశీల్దార్‌కి, ఎంపిడివోలకి కార్మికుల ద్వారా సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది అన్నారు. వెంటనే వంటకార్మికుల పెండింగ్‌లో ఉన్నా బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఎఐటియుసి మండల కార్యదర్శి కట్ల రాజు, అంగన్‌వాడి రాష్ట్ర కమీటి సభ్యులు బివివి కృష్ణకుమారి, యడ్ల సడాలు, కుడుముల సమ్మక్క, నాగలక్ష్మీ, వెంకటలక్ష్మీ, వెంకటమ్మ, సమ్మక్క, దళిత, తిరుపతమ్మ, అనసూర్య, పుష్ప తదితరులు పాల్గోన్నారు.

# మాదిగలంతా మరోపోరాటానికి సిద్ధం కావాలి

**- మాదిగలతోనే తెలంగాణ ఉద్యమం బలోపేతం**

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

మాదిగల అస్తిత్వం దెబ్బతిన్నదని మాదిగలంతా మరోపోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలుపాలని కోరుతూ ఎమ్మెల్యే రాజయ్యకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాదనలో మాదిగలు ముందు వరుసలో ఉండడం వల్లనే రాష్ట్రం సిద్దించిందని, వరంగల్‌లో మురళిదర్శన్ అధ్యక్షతన జరిగిన మాదిగల అస్తిత్వ సమావేశానికి తనతోపాటు వివిధ పార్టీల మాదిగ నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకపోతానని తెలిపారు. తాను దండోరా ద్వార వచ్చానని మాదిగలంతా ఒక్కటై తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గతంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సర్పంచ్ కొయ్యడ మల్లేశ్, ఉపసర్పంచ్ మారపాక రాములు, జేరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, మంద శ్రీనివాస్, నలిమేల నాగరాజు, గాదె శ్రీధర్, చాడ ఏలియా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కీంలా.. బీఆర్ఎస్ పథకాలా..

**- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆరోపించారు. మంగళవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈధర్నాకు సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్యక్షత వహించగా సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు, మూడునెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరిత పథకాలని వాటిని ప్రజలు నమ్మవద్దని వారు అన్నారు. ఈ పథకాలనైనా గులాబీ పథకాలుగా కాకుండా అర్హులందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నరాంచర్ల గ్రామ శివారలో ఉన్న 174సర్వే నంబర్‌పై ఉన్న స్టేటస్కో ఆర్డర్‌ను వెంటనే రద్దుచేసి అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని ఆయన డిమాండ్‌చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ విశాలాక్షికి అందచేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, బలరాం, రాజు, ఐలయ్య, సుధాకర్, జనార్దన్, బాలరాజ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లితోనే అభివృద్ధిసాధ్యం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

జనగామ నియోజకవర్గ అభివృద్ధి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్‌నాయకులు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గొల్లపల్లి అంజనేయులు గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి నుంచి రెండువందలమంది కార్యకర్తలతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా హైదరాబాద్‌కు తరలివెళ్లి ఆయనను కలిసి తమ మద్దతు ప్రకటించారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కొన్నె సర్పంచ్ వేముల వెంకటేశ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశ్, శ్రీనివాస్, మల్లేశం, వికాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంచనపల్లి పీఏసీఎస్ సీఈవోను విధులనుంచి తొలగింపు

*రఘునాథపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలో సీఈవోగా పనిచేస్తున్న వంగ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి సుమారు ఒక కోటి వరకు నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈవోను వెంటనే విధులనుంచి తొలగించాలని పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులంతా కలిసి తీర్మానం చేయడం జరిగింది. మంగళవారం తీర్మాణ పత్రాన్ని సొసైటీ చైర్మన్ రవీందర్ ఆధ్వర్యంలో డైరెక్టర్లతో కలిసి జిల్లా పాక్స్ సంస్థ అధికారికి అందచేశారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి సీఈవోగా ప్రస్తుతం సొసైటీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ప్రశాంత్‌ను నియమించినట్లు తెలిపారు. ఇందులో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మూడ్ ధర్మ, సొసైటీ డైరెక్టర్లు చల్లా దామోదర్‌రెడ్డి, పసుల ఏలియా, కె.విజయ, కావటి భాస్కర్ యాదవ్, పి.వెంకటేశ్వర్లు, ఇల్లందుల రవి, గుడెల్లి మహేష్ పాల్గొన్నారు.

## గుడిచుట్టూ సీసీరోడ్డు పనులు ప్రారంభం

*చిల్పూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని చిల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పోచమ్మ గుడి చుట్టు సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమకూరుస్తారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు వారి పాడిపంటలు పండాలని, అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*జనగామ రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*




జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సరైన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉత్తమ పౌరులుగా నిలబడేందుకు ఉపాధ్యాయుల బాధ్యత ప్రధానమని తెలిపారు. కళాశాల డైరెక్టర్ రెవ.ఫాదర్ డాక్టర్ విజయపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవజీవన చైతన్యానికి నాంది పలికే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే ఆయుధాలని, వారి ఉపదేశాలతోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉన్నదని తెలిపారు. ప్రస్తుత నవశకానికి నాందిపలికిన భారతీయ చంద్రయాన్-3 ఆవిష్కరణకు, విజయానికి వెనుక కూడా ఒక సాంకేతిక ఉపాధ్యాయ బృందం ఉన్నదని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించడంలోనే తమ ఉత్తమ భవిస్యత్ కలదని ప్రిన్సిపాల్, డైరెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని నడిపించిన విద్యార్థి బృందం మజీద్, జియాన్, కిరణ్, మనిషా, స్వాతి, అనూష, విన్సితలను ప్రిన్సిపాల, డైరెక్టర్, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్సీ కడియంకు వినతి

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని మధనాపురి వేణుగోపాలస్వామి పురాతన గుడిని మరమ్మతులు చేయడానికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్సీ కడియంశ్రీహరిని గుడి పరిరక్షణ కమిటీ సభ్యులు మంగళవారం కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుడి మరమ్మతుల గురించి రూ.50లక్షల నిధులు మంజూరు అయ్యాయని, అందులో సీజీఎఫ్ కంట్రిబ్యూషన్ కింద పదిలక్షలు జమచేసే స్థోమత తమకు లేదని తెలిపారు. గుడి వద్ద హుండీ కూడా లేదని ఇప్పటికి దాతల సహకారంతో గుడికి చిన్న మరమ్మతులు చేయించి గుడి పూజారి గృహ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కావున మంజూరైన డబ్బులు మొత్తం ఇప్పించి గుడి మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్సీని కోరడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 4ఎల్‌పి దేవాదుల కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కడియం నియోజకవర్గ ప్రజలందరు తన కుటుంబ సభ్యులేనని, గుడి మరమ్మతులతోపాటు సాగునీరు అందించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల పరుశరాములు, పల్లె రవీందర్, మందరాజు, ఆకుల నర్సింహులు, వట్టే రత్నాకర్‌రెడ్డి, ప్రొ.గుర్రం దామోదర్, జులుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, న్యాయం సంపత్‌రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, డ్రైవర్ మల్లయ్య, మందపురం సతీష్, అనిల్, మహేష్, జయప్రకాష్ పాల్గొన్నారు.



# తాసిల్దార్‌కు సమ్మె వినతి పత్రం అందంజేత

**- పాల్గొన్న అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్ కు సమ్మెతో కూడిన కరపత్రాన్ని ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు ఆధ్వర్యలో అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు 65 సంవత్సరాల రిటైర్మెంట్ అహ్వానిస్తు వాటితో కూడిన బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్ల నుప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26000 వేల రూపాయలతో ప్రభుత్వానికి ఉద్యోగులకు చెల్లించే బెనిఫిట్స్ చెల్లించాలని అన్నారు. ప్రభుత్వానికి పదినుంచి 14 అంశాలతో కూడిన డిమాండ్లను కరపత్రాన్ని విడుదల చేసి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు అందించాలని లేని యెడల ఈనెల 11నుండి నిరవధిక సమ్మెను చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పత్రాన్ని ప్రతి మండలంలో స్థానిక తాసిల్దారులకు అందజేశామని మేము చేస్తున్న డిమాండ్లకు ప్రభుత్వం ఒప్పుకోక పోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాల ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టాచర్లు సిఐటియు నాయకులు ఏఐటీయూసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆధ్వర్యంలో ఉపాధ్యయులకు ఘనంగా సన్మానం



**వరంగల్ సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** ఉపాధ్యయ దినోత్సవం సందర్భంగా నగరంలోని జూనియర్ బ్లు స్టార్ స్కూల్ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన నవ తెలంగాణ దివ్యాంగుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. అజీమ్ ఆధ్వర్యంలో ఉపాధ్యయ టీచర్ లను, దివ్యాంగ టీచర్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మొదటి స్థానం గురువులకే దక్కుతుంది సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యయులే కాబట్టి వారిని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అవుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మహనీయులు. భారతరత్న ప్రవేశపెట్టిన తొలి సంవత్సరంలోనే భారతరత్న అవార్డు పొందిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బండి శిరీష, కరస్పాండెంట్ బండి చక్రపాణి, గై సతీష్, అబ్దుల్ షబ్బీర్, సంగి సునీత, అడ్లూరి వాణి, ఎండి.సాదిక్, యాదయ్య, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పాలనా దినోత్సవాన్ని కాటారం మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులుగా 6,7,8,9,10 విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రిన్సిపాల్‌గా గుండ స్పందన, కనస్పాండెంట్‌గా సోనూప్రీతమ్, ఉపాధ్యాయులుగా రాజశేఖర్, యశ్విత, దీప, వైష్ణవి, ప్రణీత, సిద్ధూ అలరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వందన మాట్లాడారు. బడి అనే నారుమడిలో విద్య అనే విత్తనాన్ని నాటి, అక్షరం అనే నీరు పోసి, చెడు అనే కలుపును తీసి, మంచి నీతి నిజాయితీ అనే ఫలాలను సమాజానికి అందించే వారే ఉపాధ్యాయుడని ఉద్బోధించారు. పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తుల వికాసానికి తోడ్పడుతుంటాడనీ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి-సమాజ నిర్మాత అని ఉపాధ్యాయుల సేవా నిరతిని వారు కొనియాడారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉత్తమంగా రాణించిన వారికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లు, జ్ఞాపికలను బహుతులుగా అందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చీమల సందీప్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ కాటారం పాఠశాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎంపిటీసీ జాడి మహేశ్వరి, పట్టణ అధ్యక్షుడు కుంభం రమేష్ రెడ్డి, చీమల వెంకటస్వామి, కొట్టె శ్రీహరి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, చారి, రమేష్, కొట్టె జనార్ధన్, కుమ్మరి అశోక్, గంట రాజబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు శేఖర్, కాసగోని శశి కుమార్, జాడీ రాజేష్, రూపేష్, బషీర్, గోనె మహేష్, కుమ్మరి రమేష్, రవి, చిరంజీవి, కిషోర్, బొడిగె శ్రీకాంత్, మహేందర్ యాదవ్, అడువాల అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడిఏ పాలక మండలి సమావేశం నిర్వహించాలి

**కొత్తగూడ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** ఐటీడిఏ పాలక మండలి సమావేశ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, బుగ్గ బాబులు ములుగు జిల్లా జెడ్పీ ఛైర్మన్ బడే నాగజ్యోతికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన కొత్తగూడలో మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ఏటూరినాగారం సమీకృత గిరిజనాభివృద్ధి కార్యాలయం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి సంక్షేమం నిధుల కేటాయింపు చేయడంలో నిర్లక్ష్యంకు గురైందని అన్నారు. పాలక మండలి సమావేశాలు నిర్వహణ చేయకపోవడం వలన గిరిజన సంక్షేమం కుంటుపడిందని అన్నారు.తమ సమస్యలు చెప్పుకోవడం కార్యాలయంకు వస్తున్న ప్రజలపట్ల నిర్లక్ష్యం చేస్తూ వారు పెట్టుకున్న అర్జీలను పరిష్కారం చేయకపోవడం చాలా బాధాకరంగా ఉందని కార్యాలయంలో పనిచేస్తున్న అధికార యంత్రాంగం ఉన్నత స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు విభాగాలుగా ఏర్పడి ఐటీడిఏలో ఇష్టారాజ్యంగా వ్యవహారం చేస్తున్నారని ఒక్కో అధికారి ఒక్కో విధంగా ప్రవర్తిస్తూ కార్యాలయంలో గుట్టు చప్పుడు కాకుండా తమ దోపిడీని కొనసాగిస్తున్నారని అన్నారు.అందు కే త్వరితగతిన ఐటీడిఏ పాలక మండలి సమావేశం నిర్వహించి తక్షణమే ప్రక్షాళన చేసి సుధీర్ఘ కాలంగా పని చేస్తున్న అధికారులను వెంటనే బదిలీ చేయించి చిత్తశుద్ధితో పనిచేసే అధికారుల ను నియమించాలని డిమాండ్ చేశారు.






## కేంద్ర ప్రభుత్వ నిదులతోనే గ్రామాలు అభివృద్ధి

**- పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,నాయకులు డా.పి కాళీప్రసాద్**



**నడికూడ,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపి రాష్ట్ర నాయకులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,బీజేపి నాయకులు డా.పి కాళీప్రసాద్ అన్నారు.పరకాలలో బీజేపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా గ్రామాల్లో తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని వరికోల్,చౌటుపర్తి గ్రామాలలో పర్యటించారు.

**బీజేపిలో భారీగా చేరికలు...** ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అయిన వరికోల్,చౌటుపర్తి గ్రామ బీఆర్ఎస్,కాంగ్రేస్ పార్టీ నుండి వంద మంది దాక బీజేపిలోకి చేరినట్టు తెలిపారు.డా,పి కాళీప్రసాద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కేంద్రంలో నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితులై బీజేపిలో చేరుతున్నారని అన్నారు.ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీజేపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎమ్ జిల్లా అద్యక్షుడు గోదాసి చిన్నా,నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,ప్రధానకార్యదర్శి గోనెల కోటేశ్వర్,సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష్,బూత్ అద్యక్షులు గూడెం పోశాలు,వైద్యుల సమ్మిరెడ్డి,శక్తి కేంద్ర ఇంచార్జ్ మార్త అనిల్,బిజేపి నాయకులు దుబాసి వెంకటస్వామి,బీజేపి నాయకులు దివాకర్, సుధీర్,సల్పల సురేష్ బీజేపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకునే అంబులెన్స్‌కు దారేది..?


**- పరకాల బస్టేషన్ చౌరస్తా సెంటర్ నిత్యం రద్దీ - నియంత్రించని పోలీసులు**



**పరకాల,ప్రభాతవార్త:** పరకాల పట్టణంలో బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ ఆవారాగాళ్ళకు ద్విచక్రవాహనాలకు అడ్డాగా మారింది.పనిపాట లేని వాళ్ళు ఆ ప్రాంతంలో ఉన్న హోటళ్ళ ముందు వాహనాలు పార్కింగ్ చేసి రహదారులకు ఆటంకం కల్పిస్తున్నారు.మంగళవారం 108 అంబులెన్స్‌లో ప్రమాద భాదితుడిని తరలిస్తున్న క్రమంలో దారి లేక అంబులెన్స్‌ను నిలిపివేసే పరిస్థితి ఏర్పడింది.దీనితో యూత్ ఫర్ యాంటీ కరెప్షన్ సభ్యులు దానిని ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టారు.ఇక్కడ ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి రహదారులు ఇరుకుగా మారి పోతున్నాయని పలువరు ఆరోపిస్తున్నారు.బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ట్రాఫజక్ పోలీసులు నియమించి అత్యవసర వాహన దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఒడిపిలవంచలో ఉపాధ్యాయులకు సన్మానం

**కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని ఒడిపిలవంచ ,అల్లీపూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాఉలకు సర్వేపల్లి రాధాకీష్ణ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా సన్మానించినట్లు ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవి కుమార్ తెలిపారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మూల నరోత్తం రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దావు భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్, చిట్యాల బాపు, నరేష్, దేవేందర్, నవీన్ పాల్గొన్నారు.



జనగామ వార్త

# జిల్లాలో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతి సందర్భంగా గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, ఫాదర్ విజయ్‌పాల్, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌బుక్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**– తరిగొప్పులలో..:** మండలకేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో డాక్టర్ సర్వేపలిలన రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు వాంకార్ రామచందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం సర్వేపల్లి రాధాకృష్ణన్‌చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, నర్సయ్య, బేబి, సుల్తానా, చిరంజీవులు, యాదగిరి, యూసప్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**–పాలకుర్తిలో..:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతి సందర్భంగా గురుపూజోత్సవం ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. చెన్నూరులోని ఉన్నత పాఠవాలలో రిటైర్డ్ కల్నల్ భిక్షపతి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మల్లంపల్లి ఉన్నత పాఠవాలలో సద్గురు సేవా ఫౌండేషన్ తరుపున



ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విస్నూర్, గూడూరు లక్ష్మీనారాయణపురం పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటారవీందర్, సద్గురు సేవాఫౌండేషన్ అధ్యక్షులు నిత్య నిర్మాలానంద, డా.సెలవోజు చంద్రమౌళి, సర్పంచ్‌లు హేమలత కుమారస్వామి, పుస్కూరి పార్వతి రాజేశ్వరరావు, యాకయ్య, కొమురయ్య,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, మాచర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని జఫర్‌గడ్ మండలంలోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలతోపాటు కూనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తిమ్మంపేట పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను లయన్స్‌క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కూనూరు జిల్లాపరిషత్ పాఠశాలలో 20మంది ఉపాధ్యాయులను ఎన్నారై మచ్చ శ్యాంసుందర్‌రెడ్డి సన్మానించారు. అలాగే ఉప్పుగల్ జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులను గ్రామసర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ శివునిపల్లి చార్టర్ అధ్యక్షుడు ప్రోగ్రాం చైర్మన్ మంగు జయప్రకాష్, క్లబ్ మాజీ జోన్‌చైర్‌పర్సన్ లయన్‌పార్సీ కమల్ కుమార్, హెచ్‌ఎం శోభారాణి, లయన్స్‌క్లబ్ శివునిపల్లి సభ్యులు లయన్ మహ్మద్ దస్తగిరి, లయన్ పులి వినయ్‌కుమార్, లయన్ పిట్టల మహేందర్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు నుగాల ఇంద్రసేనారెడ్డి, పసునూరి కవిత, శ్రీరామోజు శ్రీనివాసరావు, అయిత కృష్ణమోహన్, సిరికొండ సునీతదేవి, కొండరవి, మంజుల రాథోడ్, అంకేశ్వరపు హరిప్రసాద్, పల్లెరాజిరెడ్డి పాల్గొన్నారు.

**– దేవరుప్పులలో..:** మండలంలో ని సీతారాంపురం గ్రామంలో యుపీఎస్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమంలో దేవరుప్పుల ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం గౌడ్, పాల్గొని రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకూబ్‌పాషా, వార్డుసభ్యులు కూరాకుల కుమార్, మాజీ ఎంపీటీసీ బస్వ వెంకన్న, గ్రామ కోఆప్షన్ సభ్యులు ఎండి.పాషా, పైండ్ల రవి, రుద్రోజు వీరాచారి, కాముని సత్తయ్య, బస్వ సోమయ్య పాల్గొన్నారు.

**– కొడకండ్లలో..:** మండలకేంద్రంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు 35మందిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కీ.శే.మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పేరం రాజలింగయ్య పేరుమీద వారి కుమారుడు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పేరం రాము ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జ్ఞాపకాలను అందచేశారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు ధరావత్ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, క్లబ్ సెక్రటరీ దోర్నం ప్రభాకర్, కోశాధికారి గాజుల రాములు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పంటరుణాలు పొందిన రైతులు వెంటనే రెన్యువల్ చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**


*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ పథకం కింద మాఫీ చేస్తున్నందున రుణాలు పొందిన రైతులు ఇప్పటివరకు రెన్యువల్ చేసుకోని రైతులు వెంటనే రుణాలు తీసుకున్న బ్యాంకుల వద్దకు వెళ్లి రెన్యువల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కోరారు. పంట రుణాలు తీసుకుని రెన్యువల్ చేసుకున్న రైతులు సంబంధిత బ్యాంక్‌లో సంప్రదించి రుణమాఫీ డబ్బులు పొందవచ్చని తెలిపారు. రుణాలు పొంది బ్యాంకులలో ఇప్పటివరకు రెన్యువల్ చేసుకోని వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత మండల అగ్రికల్చర్ అధికారిని కలిసి సలహాలు, సూచనలు తీసుకుని రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించి మేనేజర్లను సంప్రదించి వివరాలను రైతులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మృతుడికుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని దాసన్నగూడెం గ్రామానికిచెందిన శివరాత్రి వెంకటయ్య మృతిచెంగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం గ్రామానికి చేరుకుని వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని ఎమ్మెల్యే వ్యక్తంచేశారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రోళ్లకుమార్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి మేడె స్వామి, దాసన్నగూడెం మాజీ సర్పంచ్ బైరగోని చంద్రయ్య, మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ తిప్పారపు రమ్య,బాబురావు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీరెడ్డి

*దేవరుప్పుల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

మండలంలోని నీర్మాల గ్రామంలో లేగ రవీందర్‌రెడ్డి తల్లి అహల్య ఇటీవల మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. ఇదే గ్రామంలో కాడబోయిన వెంకన్న తల్లిమీనమ్మ మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, ఓయు జేఏసీ నాయకుడు ఇప్ప పృధ్వీ, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, బోనగిరి యాకస్వామి పాల్గొన్నారు.



## పటేల్‌గూడెం కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*లింగాలఘణపురం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కిసాన్‌సెల్ అధ్యక్షుడు కడుదూరి రాజిరెడ్డి అధ్యక్షతన పటేల్‌గూడెం, నవాబుపేట కంటేస్టెడ్ ఎంపీటీసీ బూడిద సదానందం ముఖ్య అతిథిగా హాజరై నూతన గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్నాల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పెండ్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా పెండ్లి (పెద్దోళ్ల) నాగయ్య, కోశాధికారిగా పెంతల నాగయ్యతోపాటు పదిహేనుమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కూస రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా దేవరాయ సంపత్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల నాగేష్, కోశాధికారిగా బండ అరుణ్‌తోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులను గ్రామ పార్టీ సీనియర్ నాయకులు , గ్రామ పార్టీ యువనాయకులు, కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసత్కారం

*దేవరుప్పుల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ బహుమతుల ప్రధానోత్సవంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా దేవరుప్పుల గ్రామంలోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అంబటి ఆంజనేయులు, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్‌లకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంశాఖమంత్రి మహ్మద్ అలీ, ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మెంటల్ వారి చేతులమీదుగా రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు.



# డ్రైనేజీల నిర్మాణం మూన్నాళ్ల ముచ్చటేనా..

- నాసిరకంగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాలు
- పర్యవేక్షణ లేని మండల అధికారులు
- వర్షం వస్తేనే క్లోరినేసన్.. లేకుంటే అంతే సంగతి
- మమ్మలను అనే వారు లేరు అంటున్న కాంట్రాక్టర్లు
- అడపా దడపా పనులు సాగిస్తూ సొమ్ముచేసుకునే పనిలో పడిన కాంట్రాక్టర్లు





**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని నాసిరకంగా డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం నిద్రావస్థలో మునుకుతున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే నాసిరకంగా డ్రైనేజీ నిర్మిస్తున్నారని పలు విమర్శలు తావిస్తున్నాయి. చిన్నపాటి వర్షాలకు కూడా కొట్టుకుపో తున్నాయి. అంటే డ్రైనేజీ నిర్మాణాలు ఎంత పటిష్టంగా చేపడు తున్నారో అర్థమవుతుంది. ఇదంతా అధికారుల అండతోనే జరుగుతున్నాయని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పాల్వంచ మండలంలోని నిర్మిస్తున్న ఓ డ్రైనేజీ నిర్మాణం చూస్తే కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. నాసిరకం సిమెంట్, ఇసుక, కంకర వాడుతూఅడపా దడపా పనిచేసి డబ్బులు పోగేసుకునే పనిలో పాల్వంచ మండల కాంట్రాక్టర్స్ ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇవి ప్రజల కోసం నిర్మిస్తున్నారా లేక కాంట్రాక్టర్స్ కోసమా.? అని పలు అను మానాలకు దారితీస్తుంది. ఇందుకు కారణం ముడు పులే అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్న కురిసిన వర్షాలకు నాగారం చెక్‌డానయం కొట్టుకుపోవడం కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవడం ఇందుకు కారణాలు నాసిరకంగా నిర్మించడం అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్లే జరిగిందని, స్వయంగా స్థానిక ఎమ్మెలేనయ వనమా స్పందించి సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. అయినప్పటికీ ఎమ్మెల్యే మాటలు బేఖాతరు చేస్తూ ఇదే తరహాలో మండలంలో డ్రైనేజీ మొదలు పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల పటిష్టం కోసం తగు చర్యలు తీసుకొని సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పాల్వంచ మండల ప్రజలు కోరుతున్నారు.

# చేసిన అభివృద్ధే మళ్లీ అధికారాన్ని ఇస్తుంది

- మండలంలో సుడిగాలి పర్యటన చేసిన మెచ్చ
- సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే
- గజమాలతో ఘనంగా సన్మానించిన నాయకత్వం



**చంద్రుగొండ, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
అధికార పార్టీ చేసిన అభివృద్ధి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మళ్లీ అధికారం పార్టీ టీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టి తీరుతారంటూ ఎమ్మెల్యే మెచ్చ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి కథథలు చెప్తూ ఓట్లు అడుక్కునేందుకు మీ వద్దకు వసానతరు అలాంటి గారడీ మాటలు నమ్మకుండా మరొకసారి నన్నే గెలిపిస్తే ఇపనపటికే మండలాన్ని కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుంటూ మండలాన్ని అభివృద్ధి చేశాను. మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్క బీఆర్ఎస్ పార్టీకి సాధ్యమని మండలంలో పోసిన సీసీ రోడ్లను ప్రారంభించే సందర్భంగా మండలానికి వచ్చిన నాపై చూపిన మీ అభిమానాన్ని చూస్తే మళ్లీ తప్పకుండా ఎమ్మెల్యేగా నన్నే గెలిపిస్తారని నమ్మకం కలుగుతుందని అన్నారు. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మెచ్చాకు అపూర్వ ఘన స్వాగతం దక్కింది. మండల పొరిమేర మద్దుకూరు గ్రామ శివారు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిన ఆయనపై అభిమానులు పూలవర్షం కురిపించి స్వాగతం పలికినారు ముందుకు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మెచ్చ నాగేశ్వరరావు మండలంలో అడుగుపెట్టిన మెచ్చకు అడుగడుగునా హారతులు స్వాగతాలు, పుష్ప గుచ్చాలతో స్వాగతాలు పలుకుతూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. మద్దుకూరులో మొదలై దామరచర్ల సీసీ రోడ్లు ప్రారంభం అయ్యన్నపాలెం చంద్రుగొండ, తిప్పనపల్లి, రేపల్లెవాడ, తుంగారం, గానుగపాడు, రావికంపాడు గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావుకు మండలంలో గజమాలతో ఘనంగా సన్మానించి డీజే డబ్బులు సాంగ్స్ కృత కార్యక్రమాలు గిరిజనుల ఆచారాల దుస్తులతో స్వాగతాలు ఊరేగించారు. అవి గమనించిన ఎమ్మెల్యే మండల నాయకత్వంపై శభాష్ అంటూ ప్రశంసలు కురిపించారు. ఇదే విధంగా వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా ముందుకు వెళ్లాలంటూ కార్యకర్తలకు సూచించిన అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ప్రజల కోసం చెప్పలేనన్ని సంక్షేమ పథకాలు చేశామన్నారు. రైతుబంధు, రైతుబీమా, షాదీ ముబారక్ కల్యాణలక్ష్మీ, దళితబంధు, బీసీ బంధు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విధాలుగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికార టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టిన సీఎం కేసీఆర్ నిలుస్తారన్నారరు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, నల్లమూతి వెంకట నారాయణ, సూర వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ, రసూల్, సత్తి, నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, గాదె లింగయ్యలు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి

**సుజాతనగర్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**
విద్యార్థులు చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాధన కోసం అహర్నిశలు కృషి చేయాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండలంలోని వేపలగడ్డలో అబునదల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ తరగతులను నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, విద్యావేత్త డాక్టర్ రమేష్‌కుమార్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీచర్స్‌డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులు నేరాల ఒలికి పోకుండా చదువుపై ఏకాగ్రత పెట్టుకోవాలని అన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వరచారి

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.వెంకటేశ్వరచారి నూతనంగా నియమితులయ్యారు. ఇక్కడ డీఈవోగా పనిచేస్తున్న సోమశేఖరశర్మ ఖమ్మం డీఈవోగా పూర్తి అధనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. దీంతో ఆయన స్థానంలో విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న వెంకటేశ్రారీని నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

## గోడె నరసింహారావు సేవలు అభినందనీయం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



గోడె నరసింహారావు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ చేసిన కలెక్టరేట్ కార్యాలయ సబార్డినేట్ నరసింహారావు పదవీ విరమణ అభినందన సభ మంగళవారం ఐడీవోసీలో నిర్వహించారు. ఆయనకు శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఏవో గన్యా, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్షుడు అజ్మీరా రాంరవి, కన్యావతి, తాజుద్దీన్, మస్తాన్, వై.నరసింహారావు, గౌతమ్‌లు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



ఈవీఎం, వీవీప్యాట్ గోదాం వద్ద పటిష్ట పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలోని వీవీ ప్యాట్, ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాం సీలు, సీసీ కెమేరాలను పరిశీలించి తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం వద్ద చేపట్టిన రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదికను పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పార్టీ మరింత అభివృద్ధికి పాటు పడాలి.!

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:* బీఆర్ఎస్‌పార్టీ మరింత అభివృద్ధికి పాటు పడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో క్యాంపు కార్యాలయంలో తొగరి శ్రీకాంత్, వినయ్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కాలనీలకు కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు యువకులు సుమారు 60 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపులో యువకులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నీట్ విద్యార్థికి ఆర్థిక చేయూత.!

**- రూ. 10వేలు అందించిన పీఆర్‌టీయూ సంఘం**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఖాశీంపల్లి గ్రామానికి చెందిన పోతునూరి రవితేజ స్థానికంగా ఉన్న జంగేడు ప్రభుత్వ పాఠశాలలో జన్మించి నీట్‌లో అత్యంత ప్రతిభ కనభర్చాడు. ఈ క్రమంలో ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థిక స్థోతమ అడ్డు వస్తుందనే విషయాన్ని తెలుసుకున్న పీఆర్‌టీయూ సంఘం స్పందించింది. జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రవితేజకు రూ. 10వేల రూపాయల నగుదను అందించి మానవతాను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగేడు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేల వితరణ

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మంజూర్‌నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి పట్టణానికి గీట్ల సంపత్‌రెడ్డి రూ. 50వేల రూపాయలు విరాళంగా అందించారు. అట్టి చెక్కును ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అందించారు. అలాగే, కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు దూగ్యాల నారాయణబాబు రూ. 50వేలు అందించారు. కౌన్సిలర్ శిరప అనిల్‌తో పాటు ట్రస్టు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 2వ రోజుకు చేరుకున్న టీఎస్ఎస్ ఉద్యోగుల సమ్మె

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:* తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ఎస్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె మంగళవారంతో 2వ రోజుకు చేరుకుంది. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల అందరిని రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతన పేస్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తాము ఎంతో కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించేంత వరకు తమ సమ్మె విరమించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మె గౌరవ అధ్యక్షులు చాంద్‌పాషా, జాక్ నాయకులు సంపత్, చంద్రమౌళి, ఉమాదేవి, ఇందిర, రాజు, కుమార్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను చెల్లించాలి

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐటీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను చెల్లించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను 15 రోజులలో వారి ఖాతాలలో వేయకుంటే ఈనెల 20 నుండి సమ్మె చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమల, కోమల, సుగుణ, లక్ష్మి, రామ తదితరులు పాల్గొన్నారు.

## పలిమెలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*కాటారం, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



పలిమెల మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానం చేశారు. మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కురుసం బుచ్చమ్మ, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దందేర రాజేందర్, ఎంపిటిసి కళ్యాణి, పంకెన సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు బాడిషా సారయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభాయాత్ర

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా స్వామి వారి విగ్రహాలను భక్తులతో కలిసి శోభాయాత్ర నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రధాన వీధులలో శోభాయాత్ర కొనసాగించారు.

## ఎమ్మెల్సీ కడియంను మర్యాదపూర్వకంగా కలిసిన నవాబుపేట నాయకులు

*లింగాలఘణపురం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని లింగాలఘణపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా నవాబుపేట గ్రామంలో పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ గురించి చర్చించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా గౌడ ఐక్యసాధన సమితి అధ్యక్షుడు బూడిద నర్సయ్యగౌడ్, స్థానిక ఎంపీటీసీ తీగల సిద్దు, నవాబుపేట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగపురి రాములుగౌడ్, వడిచర్ల గ్రామ గౌడ ఐక్యసాధన సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి వీరస్వామిగౌడ్, నవాబుపేట గ్రామ గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు బూడిద కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

-చిల్పూర్..: మండలంలోని కొండాపూర్‌గ్రామ సర్పంచ్ లోడం రజిత రవిందర్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్‌ను కడియం శ్రీహరికి ప్రకటించిన సందర్భంగా కడియంను మర్యాదపూర్వకంగా ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ ఆధ్వర్యంలో బీఎస్‌పీ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కడియం నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గాలిప్రవీణ్, ఉపసర్పంచ్ సొద సంపత్, బీఆర్ఎస్ సీనియర్‌నాయకులు కొండ తిరుపతి, రాజయ్య, రాజు, నిలమ్మ, అరుణ, శోభ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :*



మండలం లోని బండనాగారం గ్రామంలో గత వారంరోజుల క్రితం బండనాగారం గ్రామ వాసి శోభ బీబీనగర్‌లో రోడ్డు ప్రమా దంలో మృతిచెందగా వారి కుటుంబానికి రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థికసాయం అందచేశారు. అనంతరం బండనాగారం మాజీ సర్పంచ్ చల్లసుధాకర్‌రెడ్డి తల్లి కమలమ్మ మృతిచెందగా ఆమె పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, బండనాగారం సర్పంచ్ కవిత, మాజీ సర్పంచ్ నర్సి రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

# వాటాలిస్తేనే దళితబంధు

-ముగ్గురికే పూర్తిమొత్తం.. మిగతా వారికి సగం సగం
-అమాయకులతో ఆటలాడుతున్న నాయకులు
-జాతీయ రహదారిపై ధర్నా,రాస్తారోకో చేసిన దళితులు



మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త
పేద ప్రజల అభ్యున్నతికై రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన దళితబంధు పథకాన్ని కొంతమంది అబాసుపాలు చేస్తున్నారని కత్తుల వెంకన్న ఆరోపించాడు. మంగళవారం మండలంలోని కంబాలపల్లి జాతీయ రహదారిపై దళితులతో కలసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది దళారులు ఆ పథకాన్ని నీరుగారుస్తున్నారని విమర్శించారు. గ్రామంలో 14మంది దళితులకు దళితబంధు మంజూరు కాగా పొలెపంగు ఎల్లయ్య, దాసరి మోహన్‌రావు, కంచనపెల్లి సైదులు అను ముగ్గురికి రూ.10లక్షల చొప్పున మంజూరి కాగా మిగతా 11మంది సభ్యులను ఎంపిక చేయాల్సి ఉండగా 22మంది సభ్యులను ఎంపిక చేసి వారందరికి సగంసగం పంపిణీ చేసేందుకు అధికార పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించాడు. రూ.10లక్షలు వచ్చిన వ్యక్తి రూ.2లక్షలను మధ్యవర్తికి ముందుగా ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఐదు లక్షల చొప్పున తీసుకున్న వారు రూ.లక్ష మధ్యవర్తికి చెల్లించే విధంగా ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు. దళితబంధు పథకంలో ఎంపికలో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని అర్హులైన వారికి దళితబంధు అందేలా చూడాలన్నారు. ఈ ధర్నాలో బిర్రు కిరణ్, వెంపటి శ్రీనివాస్, కత్తుల యుగందర్, చాగంటి కృష్ణ, సంపంగి వీరన్న, సంపంగి సులోచనతోపాటు దళితులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు



మహబూబాబాద్, ప్రభాతవార్త
ఉపాధ్యాయులే నవసమాజ నిర్మాతలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో గురుపుజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లతో కలసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మట్టిముద్ద లాంటి వారని శిల్పంలా మార్చే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది మాత్రం ఉపాధ్యాయులేనని వారిని ఎప్పట్టికి మర్చిపోవద్దన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున నిరక్ష్యరకాస్యత పారద్రోలేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. విద్య ద్వారానే సమూలమైన మార్పు చూడగలుగుతామని స్ఫూర్తి పొందిన వారి కథలు విద్యార్థులకు వివరించాలన్నారు. దొంగతనాలు చేసే వాల్మీకి సైతం మహర్షిగా మారాడని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గుర్తుచేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో రమాదేవి, విద్యాశాఖ అధికారి రామారావు, శ్రీరాములు, బుచ్చయ్య, సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపుజోత్సవ వేడుకలు



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త
మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో గురుపుజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వారికి బహుమానంగా మొక్కలను అందజేశారు. వివిధ గ్రామాల పాఠశాలల్లో గురుపుజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు రాందాస్, ఉపాద్యాయులు విజయలావణ్య, ప్రేమ్‌కుమార్, రవి, వాణిదేవి, అరుణ, రవీందర్, శ్రీధర్, శ్రీలత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



మహబూబాబాద్ కల్చరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాద్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని బ్రహ్మణపల్లి శివారు జిల్లెల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆవునూరి రవి గత 13సంవత్సరాల నుండి పలురకాల కృత్యాలతో విద్యానందిస్తూ విద్యార్థులను సర్వోన్నతులుగా తీర్చిదిద్దుతున్నందున అతన్ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ.. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగినట్లు అయిందన్నారు. తన జీవితాంతం విద్యార్థుల అభ్యున్నతికై కృషిచేస్తానని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అన్నివర్గాలకు అండగా ఉంటుంది




మరిపెడ, సెప్టెంబర్05, ప్రభాతవార్త
రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో 2018-19సంవత్సరానికి గాను ఎస్సి కార్పోరేషన్ ద్వారా మంజూరైన తానంచెర్ల గ్రామానికి చెందిన కొమ్ము జనార్ధన్, సీత వెంకన్నలకు రూ.35వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధికమెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దన్‌సింగ్, సూపరింటెండెంట్ శేష శైనం, నాయకులు లక్‌పతి, ముకేష్, నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

మరిపెడ, సెప్టెంబర్05, ప్రభాతవార్త
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సిపియం మండల కార్యదర్శి దుండి వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం సిపియం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా సిపియం, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహాశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. దారిద్ర్యం, నిరుద్యోగం, పేదరికం పెరుగుతుంటే ఆదాని, అంబానిల సంపద ఎలా పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ భవన నిర్మాణ కార్మిలకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని హామి ఇచ్చి ఇంతవరకు ఇవ్వలేదని మండిపడ్డాడు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే కార్మికులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ ఉప్పలయ్య, యాదగిరి, రామ్మూర్తి, జామ్మూర్తి, సైదులు, మురళి, శ్రీను, పటాన్‌పాషా, సుధాకర్, లింగన్న, అమీర్, శ్రీరాములు, సైదులు, బాబు, శ్రీను, అమిన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కడియంను కలిసిన ఎంఆర్‌పిఎస్ నేతలు



మహబూబాబాద్ (నెహుసెంటర్ )సెప్టెంబర్5 ప్రభాతవార్త:
మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని మంగళవారం హన్మకొండలోని తన క్యాంపు కార్యాలయంలో యంఅర్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లాఅద్యక్షుడు కొండ్రు ఎల్లయ్య కలిశారు. స్టేసన్ ఘన్‌పూర్ నుండి బిఅర్ఎస్ ఎమ్మేల్యే అభ్యర్దిగా పోటిలో ఉంటున్న కడియంకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేశారు .అట్లనే మానుకోటలోని 17వార్డులో ఉన్న కెటిఅర్ కాలనీకి సిసి రోడ్డుకు 10లక్షలు కోరగా కడియం సానుకూలంగా స్పందించి తన ఎమ్మేల్సీ నిదులనుండి ఇస్తానని హామీ ఇచ్చారు.కడియంను కలిసినవారిలో పులిశ్రీను, ముప్ప గుట్టయ్య,సిహెచ్‌రాధ,సంద్యా,తదితరులు ఉన్నారు.

## బేగంను సన్మానించిన మహర్షివిద్యాలయం



మహబూబాబాద్ (నెహ్రుసెంటర్) సెప్టెంబరు 5ప్రభాతవార్త:
జిల్లాకేంద్రంలోని మహర్షివిద్యాలయంలో ఉపాద్యాయ దినోత్సవం సందర్బంగా విశ్రాంత ఉపాద్యాయురాలు ఫాతిమాజోహారబేగంను మంగళవారం ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ సుధాఅర్జునరెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయులు జ్ఞానమనే జలాన్ని పోస్తూ..భావిభారత పౌరులుగా తయారు చేస్తూ మాతృభాషలో మాదుర్యాన్ని చవి చూపిస్తారని అన్నారు.తల్లిలా లాలిస్తూ ..తండ్రిలా రక్షిస్తూ ..స్నేహితుడిలా చేరదీస్తూ అప్పుడిలా అదరిస్తూ ఉపాద్యాయుడు తన జీవితాన్ని పిల్లలకు అంకితం చేస్తారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ సూర్యకుమారి ,ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## ఎస్పిని కలసిన ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

మహబూబాబాద్, సెప్టెంబర్05, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పి చంద్రమోహన్‌ను లంబాడ హక్కుల పోరాటసమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కలసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ గిరిజనజిల్లా అయిన మహబూబాబాద్‌లో గిరిజనుల సమస్యలు వారి స్థితిగతులను ఎస్పికి వివరించారు. ఎస్పిని కలసిన వారిలో వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, ధరావత్ రమేష్‌నాయక్, హతిరాంనాయక్, కెలోతు మల్సూర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్05, ప్రభాతవార్త



మండలంలోని మాధవపురం ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యాకమిటీ చైర్మన్ నూకల వెంకన్న ఉపాద్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాద్యాయుడు సంకా బద్రినారాయణతో పాటు ఉపాద్యాయ బృందానికి ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. సమాజంలో ఉపాద్యాయ వృత్తి అత్యంత గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మావెంకట్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 7న వ్యవసాయ మార్కెట్ బంద్

మహబూబాబాద్, సెప్టెంబర్05, ప్రభాతవార్త
ఈ నెల 7న గోకులాష్టమి సందర్బంగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డు బంద్‌చేస్తారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్ మంగళవారం పెర్కొన్నాడు. రైతు సోదరులు గమనించి మార్కెట్‌కు సరుకు తీసుకరావోద్దని తెలిపారు.

# మండల ఉత్తమ అద్యాపకులు సన్మానం

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాద్యాయ దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని వివిద పాఠశాలలకు చెందిన 12మంది ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైయ్యారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రీ, ఎంఈఓ గుగులోతు రాము, స్ధానిక సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు. సన్మాన గ్రహితలైన ఉత్తమ ఉపాద్యాయుల్లో 1) ఎస్ రాజు పిఎస్ ధర్మతండ 2) శ్రవంతి జడ్పిఎచ్ఎస్ ఆలేరు 3) వేణుగోపాల్ మోడల్‌స్కూల్ 4) కరుణాకర్ జడ్పిఎచ్ఎస్ మేచరాజుపెల్లి 5) మహేందర్ ఎంపిపిఎస్



కుంటతండ 6) బిక్షపతి జడ్పిఎచ్ఎస్ చిన్నముప్పారం 7) సదానంద్ ఎంపిపిఎస్ కాచికల్ 8) ప్రభాకర్ పిఎస్ చిన్నముప్పారం 9) రాజశేఖర్ నైనాల 10) రామకృష్ణ పిఎస్ పంతులు తండ 11) గోవర్ధన్ ఎంపియుపిఎస్ నర్సింహులగూడెం 12) క్రిష్ణవేణి కెజిబివిలను సన్మానించారు. వివిద ఉపాద్యాయ సంఘాల బాద్యులు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూరు వార్త

## జిల్లా ఉత్తమ ఉపాద్యాయులకు సన్మానం

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఉపాద్యాయ దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని వివిద పాఠశాలలకు చెందిన ఐదుగురు ఉపాద్యాయులను జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికైన క్రమంలో మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, డిఈఓ రామారావు చేతుల మీదుగా శాలువాతో సన్మానించారు. వీరిలో మండల కేంద్రానికి చెందిన మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్, ఆలేరు జడ్పిఎచ్ఎస్‌కు చెందిన జావిదుల్లా బేగ్, ఎంపిపిఎస్ భగ్నాతండాకు చెందిన సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి, మోడల్‌స్కూల్‌కు చెందిన సంగీత, ఎంపిపిఎస్ మేచరాజుపెల్లికి చెందిన జీవన్‌కుమార్‌లు ఉన్నారు.

## విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం

తొర్రూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త



నకిలీ ఆడ, మగ వరి విత్తనాలు అందజేసిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్ట పరిహారం దక్కిందని వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నర్సింహాలపేట మండాలనికి చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెని ప్రతినిధుల మాటలు నమ్మి రబ్బి సీజన్‌లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేసి దాదాపు ఐదు ఎకరాల్లో నాటు వేస్తారు. సాగు కోసం ఎకరాకు 35 వేల నుంచి 45 వేల రూపాయిల వరకు పెట్టుబడి పెట్టినారు. ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా దిగుబడి రావడంతో మోసపోయిన రైతులు వినియోగ దారుల సమాచార కేంద్రాన్ని సంప్రదించడంతో వెంటనే కంపెనీకి నోటిసులు పంపించడంతో స్పదించిన కంపెని ప్రతినిధులు ఎకరాన రూ.40 వేలు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు. దీంతో 56 మంది రైతులకు నష్ట పరిహారం అందిందని వారు తెలిపారు. అదే విధంగా భవ్యశ్రీ చిట్‌ఫండ్ నుండి నెల్లికుదురు మండలానికి చెందిన మోహాన్‌రావుకు రూ.13.50 లక్షల పరిహారం అందించినట్లు తెలిపారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

నర్సింహులపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఆదారపడి ఉందని స్ధానిక జడ్పిటీసి భూక్య సంగీత అన్నారు. మంగళవారం గురుపూజోత్సవంను పురష్కరించుకుని గోపతండ ప్రాథమిక పాఠశాలలో ఎచ్ఎం చంద్రకళతోపాటు ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు చీకటి మహేష్, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ పూర్ణచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా ఓడపల్లి పుల్లయ్య

దేవరుప్పుల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షుడిగా ఓడపల్లి పుల్లయ్య, ఉపాధ్యక్షుడుగా పులిపంపుల సురేష్‌గౌడ్‌లను కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా పార్టీ కార్యకర్తలు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేష్, కోశాధికారి మారెపల్లి మురళి, గ్రామపార్టీ కార్యకర్తలు నారెడ్డి నర్సిరెడ్డి, రాంరెడ్డి, మరాఠి స్వామి, గుమ్మల పిచ్చయ్య, చింత సోమయ్య, కోతి నరేందర్, చింత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలి తప్పదు : ఎంపిపి

నర్సింహులపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగికి బదిలి తప్పదని, ఉద్యోగం చేసిన సమయంలో ఉద్యోగిగా చేసిన సేవలు కలకాలం గుర్తిండి పోతాయని స్ధానిక ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో మండల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మండల ఎంపిడిఓగా విదులు నిర్వహించి, బదిలిపై వెళ్ళిన ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డికి ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ఎంపిపి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.....ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి మండలాన్ని జిల్లాలోనే ఓ ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దటంలో కీలకపాత్ర పోషించడన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వివేక్, ఎస్సై సతీష్, ఎంపిఓ సోంమ్లా నాయక్, వైస్ చైర్మెన్ దేవేందర్, సర్పంచ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు శంకర్, రవి కుమార్, రైతుబంధు మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు రజితారెడ్డి, యాదలక్ష్మి, నర్సయ్య, సీతారాములు, యాకయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి గర్జనను విజయవంతం చేయాలి

నర్సింహులపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఈ నెల 10న హైద్రాబాద్‌లో నిర్వహించే బిసి గర్జనను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు పిలుపునిచ్చారు. మంగళవారం ఈమేరకు సంబందిత గోడపత్రికను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాం వద్ద అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ 60% ఉన్న బిసిలకు 23సీట్లు, 5% ఉన్న రెడ్లకు 40సీట్లు, 6% ఉన్న వెలుమలకు 11సీట్లు కేటాయించి బిసిలకు మోసం చేసిందన్నారు. ఇప్పటికైన కాంగ్రేస్, బిజేపి పార్టీలు బిసిలకు దమాష ప్రకారం ఎక్కువ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల యూత్ అధ్యక్షులు చల్లమల్ల పవన్, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, సభ్యులు సమ్మయ్య, రాకేష్, భరత్, నరేష్, వీరబాబు, శ్రీశైలం, మహేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలవికాస ఆద్వర్యంలో ఉచితవైద్య శిబిరం

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బాలవికాస నేతృత్వంలో గ్రామ సర్పంచ్ కాశమల్ల పద్మ ముఖ్య అతిదిగా విచ్చేయగా లక్ష్మినర్సింహా హాస్పటల్ హన్మకొండ వారితో కేవలం స్త్రీలకోసం ఉచితవైద్య శిబిరం నిర్వహించినట్లు బాలవికాస ప్రతినిధి రమ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామానికి చెందిన దాదాపు 120 మందికి ఈ శిబిరం ద్వార పరిక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ నిఖల్, సిబ్బంది క్రిష్ణవేణి, స్వరాజ్యం, సుబాష్, పాష, రాజేష్‌లతోపాటు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాద్యాయులైన వేళ

నర్సింహులపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాద్యాయ దినోత్సవంను పురష్కరించుకుని విద్యార్థులే ఉపాద్యాయులుగా స్వయం పరిపాలన దినొత్సవంను నిర్వహించుకున్నారు. ప్రిన్సిపాల్‌గా రాహుల్, వైస్ ప్రిన్సిపాల్‌గా శ్రీజ, పాఠశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్‌గా మల్లేశ్వర్‌రావు, ఉపాద్యాయులుగా యాకుబ్, యాకయ్య, రామారావు, కృష్ణ, జ్యోతి, విగ్నేశ్వరరావు, లక్ష్మిప్రసన్న, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఉపాద్యాయ దినొత్సవం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సర్వేపల్లి రాధకృష్ణన్ జన్మధినంను పురష్కరించుకుని మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రన్సిపాల్ విజయలలిత ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ వి వెంకయ్య, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం


**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని అప్పరాజుపల్లి యుపిఎస్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈమేరకు ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో హెచ్‌ఎం భీముడుతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని క్లబ్ ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేసారు. విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లలు భావిభారత పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయ లోకం అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కూడా



ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించి గ్రామ సర్పంచ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దేశంలో, రాష్ట్రంలో విరివిగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సిపియం పార్టీ మండలశాఖ కార్యదర్శి జల్లే జయరాజు అన్నారు. మంగళవారం మండలంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో సిపియం పార్టీశాఖ ఆధ్వర్యంలో గ్యాస్ సిలండర్‌లతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజలపై బారాలు మోపుతూ ప్రజానికాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. 500 ఉన్న గ్యాస్ ధరలను 1200పెంచి ఎన్నికలు సమీపిస్తున్న వేళ తూతూ మంత్రంగా రూ.200 తగ్గించి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టి కృష్ణ, కుమార్, జయమ్మ, సామెల్, ముత్తమ్మ, శారధ, సురేష్, ఉపేంద్ర, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కారే

**హుస్సేన్‌నాయక్**

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం అని గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. బిజెపి ఇంటింటి ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మండలంలోని కాట్రపల్లి శివాలయంలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని రాష్టంలో కూడా అధికారంలోకి వస్తే అభివృద్ధిలో తెలంగాణ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానికుడినైన నాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీ పేదలకు అండగా నిలుస్తుందని పార్టీకి ప్రజలు అండగా ఉండాలన్నారు. జిల్లెల తండాలో పలు పార్టీల నుండి సుమారు 50మంది కార్యకర్తలు ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, గాంతి వెంకట్‌రెడ్డి, రామడుగు వెంకటాచారి, రేవంత్‌రెడ్డి, సిద్దార్థరెడ్డి, సతీష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకన్న, రాజ్‌కుమార్, రాములు, కరుణాకర్, విజేందర్, మంజుల పాల్గొన్నారు.



## రేపల్లెవాడ పాఠశాలలో టీచర్స్‌డే



**గంగారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని రేపల్లెవాడ గిరిజన ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం ముడిగ రాంచందర్, ఉపాధ్యాయుడు జెజ్జరి వెంకటేశ్వర్లును పూలమాలలతో సన్మానించారు. అభివాదం చేసి గురు భక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత గురించి హెచ్‌ఎం రాంచందర్ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.

## ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

టీచర్స్‌డే సందర్భంగా మండలంలోని ముగ్గురు హెచ్‌ఎంలతో సహా ఆరుగురు ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసారు. మండలంలోని అయోధ్యాపురం హెచ్‌ఎం హనుమంతరావును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినట్లు ఎంఇఓ శ్రీదేవి తెలుపగా ఐటిడిఎ పాఠశాలలకు సంబంధించి సీతానగారం ఎహెచ్‌ఎస్ హెచ్‌ఎం గాంగునాయక్, గూడూరు బాలికల ఎహెచ్‌ఎస్ హెచ్‌ఎం సాయిబాబా, బేతంచెర్ల ఉపాధ్యాయుడు ముయ్యబోయిన వెంకన్న, సీతానాగారం ఎహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు జి శ్రీనివాస్, మట్టెవాడ ఎహెచ్‌ఎస్ సిఆర్‌టి కె శ్రీరాములును ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు ఎపిఎంఓ వీరులాల్ తెలిపారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయులకు మండల వాసులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా పరిషత్(బాలుర) ఉన్నత పాఠశాలలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులకు విద్యార్తులు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ రాష్టపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ పులువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత అత్యున్నత రాష్టపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.దుర్గయ్య ఉపాధ్యాయులు వేణుగోపాల్, జాతీయ గుండేటి యోగేశ్వర్, శ్రీనివాస్ స్వామి, చిమ్మని శ్రీనివాస్, రేని రాజయ్య, రంగ రాణి, మహేష్, సునిత దేవి, డి.హరిదాసు, బి.రాజమౌళి, కె ఉదయ్, చారి, నాజరాజు భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.




## తాళ్లతండాలో పోషకాల వారోత్సవ వేడుక



**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని తాళ్లపాటితండాలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషకాల వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నాయకపల్లి, తీగలవేణి, లక్ష్మీపురం, కాలనీతండా, తాళ్లతండా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా తాళ్లపాటితండా పాఠశాల ప్రాంగణంలో అంగన్‌వాడీ కేంద్రాల లబ్దిదారులను సమావేశ పరచి పోషక విలువలు గల ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయల గురించి వివరించారు. పోషకాలనిచ్చే కూరగాయలతో మ్యాప్ వేసి ప్రదర్శించారు. పోషకాహార లోపం ఉన్నవారు తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు రాధతో పాటు ఆయా అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పార్వతి, రమాదేవి, భారతి, సరోజన, వెంకటమల్లమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపణీ

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థికసహాయ చెక్కులను ఈనెల 6న పంపిణి చేయనున్నట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆరోజు ఉదయం 11 గంటలకు గూడూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న చెక్కుల పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరవుతారని, ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తహసిల్దార్ కోరారు.

## పార్టీ కార్యాలయ ప్రారంభం విజయవంతం

**గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

గూడూరులో ఈనెల 4న నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుక విజయవంతమైందని ఆపార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ వేడుకకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన పార్టీ శ్రేణులు నాయకుల్లో నూతనోత్తేజాన్ని కలిగించారని అన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరగడానికి సహకరించిన పార్టీ శ్రేణులందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, మండల మల్లేష్, గోపగాని యాదగిరి

# 9న జరిగే జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ**

*జనగామ టౌన్, సెప్టెంబరు 5 (ప్రభాతవార్త) :*




న్యాయవాదులు తమ వద్ద ఉన్న పెండింగ్‌లో రాజీపడడానికి అవకాశం ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకుని పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ జిల్లా న్యాయవాదులతో సీనియర్ సివిల్‌కోర్టులో ఈనెల 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ మాట్లాడుతూ న్యాయవాదులకు తమ దగ్గర ఉన్న పెండింగ్‌లో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు కానీ, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునే వేదిక ఈ లోక్ అదాలత్ అని సూచించారు. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసు లోక్ అదాలత్‌కు పంపబడి ఆ తరువాత పరిష్కరించబడినట్లయితే వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇరువర్గాలు గెలిచినట్లేనని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందని, ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి పడదగిన క్రిమినల్ కేసు లు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరికి సంబం ధించిన కేసులు, మోటారు వెహి కల్ య ా క్సి డ ె ంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సి.విక్రమ్, జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మదతోపాటు జనగామ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూరెళ్ల శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మంగళవారం నాడుజిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుహాసినితో కలిసి కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గోడౌన్ పరిసర ప్రాంతాల్లో సీసీకెమెరాలు, ఫైర్ సేఫ్టీ, పోలీస్ సిబ్బంది హాజరు రిజిష్టర్ ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని తనిఖీచేశారు. ప్రతినెలా వారి సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలియచేశారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం తహసీల్దార్ ఎతేషాం అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని కేయూలో నిరసన

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 5 (ప్రభాతవార్త) :*



యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని అసిస్టెంట్ ప్రొ.వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. మంగళవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 128రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సలహాదారులు డాక్టర్ గడ్డం కృష్ణ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రమేష్, రాజేష్‌రెడ్డి, ఆర్టిప్రసాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, భాగ్యలక్ష్మీ, రేఖ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపుజోత్సవ వేడుకలు

*హన్మకొండ, సెప్టెంబర్05, (ప్రభాతవార్త)*



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆకుతోట కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రసంగించారు. కాగా ఫైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమారియాదవ్, డైరెక్టర్ రాజేంద్రకుమార్, రమాదేవి, రమేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.అనంతరం విద్యాసంస్థల ఉపాధ్యాయబృందాన్ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 55వ డివిజన్ బీమారంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కాగా మాస్టర్ జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థి దీపక్ 450పేపర్లపై చేతితో వేసిన సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సుదర్శన్

**సన్మానిస్తు మంత్రి దయాకర్, ఎమ్మెల్యే నరేందర్**

*వరంగల్ సెప్టెంబర్ 05 (ప్రభాతవార్త):*



వరంగల్ జిల్లా ఉత్తమ బెస్ట్ టీచర్ అవార్డుకు చిదురాల సుదర్శన్ ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఉత్తమ సేవలు అందించినందుకు వరంగల్ కలెక్టర్ జిల్లా ప్రావీణ్య సారథ్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. నగరంలోని రంగసాయి పేటకు చెందిన సుదర్శన్ పర్వతగిరి మండల్ చింత నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2023 సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అవార్డు గ్రహీతలందరూ రాష్ట్ర మంత్రులు జిల్లా కలెక్టర్ డీఈవో చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో డీఈవో వాసంతి, మంత్రి దయాకర్, ఎమ్మెల్యే నరేందర్‌లు అవార్డులను అందజేసి పలువురు సుదర్శన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవిందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల పట్టాభి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అవార్డు గ్రహీతలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్**

*వరంగల్ క్రైం సెప్టెంబర్ 05 (ప్రభాతవార్త):*



ఠాణాలకు వచ్చే మహిళా పిర్యాదులపై స్థానిక పోలీసులు తక్షణమే స్పందించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ అన్నారు. మంగళవారం పోలీస్ కమీషరేట్‌కు చెందిన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి ప్రజలకు అధికభారం పడకుండా ఈ నెల 9వరకు నిర్వహించ బోయే జాతీయ లోక్అదాలత్‌లో అనివార్యక కారణాలతో క్షణికావేశాలలో ఇతర కారణాల వలన కేసులపాలైన వారిని ఎక్కువశాతం సయోధ్య కుదుర్చాలని అప్పుడే వారి జీవితం సుఃఖప్రాయం కాగలదని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. శాంత భద్రతల దృష్ట్యా గత మూడు సంవత్సరాల క్రితం నేరాలు చేసిన నేరస్తులను నగరంలోని రౌడీషీటర్లను ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని వారి వ్యవహారశైలిపై దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన నేరస్తులపై భూకబ్జాదారులపై పిడి యాక్ట్ నమోదు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు మురళీధర్, రవిందర్, సీతారాం, ఎసిపిలు ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జంక్షన్‌ల అభివృద్ధికై ప్రభుత్వం కృషి

**-ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*హన్మకొండ, సెప్టెంబర్05, (ప్రభాతవార్త)*

నగరంలోని జంక్షన్‌ల అభివృద్ధికై ప్రభుత్వం కృషిచేయనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం వరంగల్ పశ్చిమ పరిధిలోని పలు జంక్షన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చారిత్రక నగరమైన వరంగల్‌ను సుందరీకరణ చేయడానికై వెడల్పైన రోడ్లు, పచ్చదనం పరిశుభ్రత ఉట్టిపడేలా ఉద్యానవనాలు ఏర్పాటు చేయడంతోపాటు ఒక్కొక్క జంక్షన్‌లో ఒక్కొక్క థీమ్‌తో జంక్షన్ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రూ.3కోట్లతో 19జంక్షన్‌లను అభివృద్ధి చేయడానికి కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9న రాష్ట్ర ఐటిపురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారని కాలోజీ కళాక్షేత్రంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఒఎస్‌డి కృష్ణ, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, మర్రి యాదవరెడ్డి, మున్సిపల్ డిఈ సంతోష్, ఈఈ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.